గౌతమ్ న్యూస్
తెలుగు దిన పత్రిక
రిపోర్టర్స్ కావలెను.
GTV GAUTHAM NEWS
9441735522
9849440951
అనతి కాలంలోనే విశేష ప్రజాదరణ పొందుతున్న గౌతమ్ న్యూస్ తెలుగు దినపత్రికకు మరియు Gtv లో పని చేయుటకు స్టాఫ్ రిపోర్టర్లు ,ఆర్ సీ ఇంఛార్జీలు, మండల విలేకరులు కావలెను.

# గౌతమ్ న్యూస్
## తెలుగు దిన పత్రిక

ప్రతి క్షణం ప్రజల కోసం...
24 X 7
GTV GAUTHAM NEWS
Voice of Truth...
GAUTHAM NEWS TV

హైదరాబాద్ సంపుటి : 01 సంచిక : 258, ఎడిటర్,భీముడు నాయక్ పేజీలు : 12, వెల రూ. 1, సోమవారం - 28 - అక్టోబర్ - 2024
PUBILSHED FROM HYDERABAD, CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD

## వయనాడ్ ప్రజలకు ప్రియాంక గాంధీ బహిరంగ లేఖ

ఎన్నికల్లో పోటీ నాకు కొత్త కావొచ్చు... పోరాటం మాత్రం కాదన్న ప్రియాంక

ప్రకృతి సృష్టించిన బీభత్సాన్ని కళ్లారా చూశానన్న ప్రియాంక గాంధీ



2

ఆ కష్టాల తర్వాత మీరు ముందుకు కదిలిన తీరు స్ఫూర్తిదాయమని వ్యాఖ్య

వయనాడ్ ఓటర్లు తనకు మార్గదర్శకంగా నిలుస్తారని ప్రియాంక ఆశాభావం

## ఝార్ఖండ్ ఎన్నికల బ్రాండ్ అంబాసిడర్‌గా ధోనీ




2

ఈ మేరకు రాష్ట్ర చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ రవికుమార్ ప్రకటన

81 అసెంబ్లీ స్థానాలు కలిగిన ఝార్ఖండ్ లో రెండు విడతల్లో ఎన్నికలు

నవంబర్ 13న తొలి విడతలో 43 స్థానాలకు ఎన్నికలు

మిగిలిన 38 స్థానాలకు నవంబర్ 20న ఎన్నికలు.. 23న ఫలితాలు

## మహారాష్ట్ర ఎన్నికలు.. మోదీ, షాతో సహా 40 మందిని స్టార్ క్యాంపెయినర్లుగా ప్రకటించిన బీజేపీ



2

మహారాష్ట్ర లో మొత్తం 288 స్థానాలకు ఒకే విడతలో ఎన్నికలు

నవంబర్ 20న ఎన్నికలు నిర్వహించి.. 23న ఫలితాలు వెల్లడి

రాష్ట్రంలో మొత్తం 9 కోట్ల 63 లక్షల మంది ఓటర్లు ఉండగా.. లక్షా 186 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు



## హైదరాబాద్ నగరంలో డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉంది..

- హైదరాబాద్ విషయంలో హైలేవల్ మీటింగ్ ఏర్పాటు చేసి కావాల్సిన నిధులు మంజూరు చేసి నగరాన్ని రక్షించాలి
- దురదృష్టవశాత్తు గత కొన్నిరోజులుగా క్రాంటాక్టర్లకు బిల్లులు రావడం లేదు..
- మంజూరు అయిన పనులకు టెండర్లను పిలిస్తే క్రాంటాక్లర్లు ముందుకు రావడం లేదు
- అనేక బస్తీలు, హైదరాబాద్ చుట్టుపక్కల కాలనీలలో ఓపెన్ డ్రైనేజీ ఉంది.. మిగతా..2లో

## మూసీ నిర్వాసితుల పిల్లలకు ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మిస్తాం



హైదరాబాద్ నగర అభివృద్ధికి పదివేల కోట్లు కేటాయించాం

అభివృద్ధిపై కొన్ని నెలలుగా కావాలనే కొందరు విష ప్రచారం చేస్తున్నారు

మంచినీటి ఎద్దడి లేకుండా గోదావరి, కృష్ణ ,మంజీరా నదుల నుంచి తాగునీరు అందిస్తున్నాం

నిర్వాసితులైన డ్వాక్రా మహిళలకు 1000 కోట్ల వడ్డీ లేని రుణాలు ఇస్తాం..


# "ఫోకస్ ఆన్ ఇండియా"...

- భారత్ కు జర్మనీ భారీ గుడ్ న్యూస్!
- "ఫోకస్ ఆన్ ఇండియా" పేరిట ఒక పత్రం విడుదల
- రాబోయే 25ఏళ్లకు వికసిత్ భారత్ కోసం రోడ్ మ్యాప్ రూపొందించాం
- నైపుణ్యం కలిగిన భారత శ్రామిక శక్తి కోసం వీసాల సంఖ్యను పెంచింది



ఢిల్లీ: 18వ ఆసియా ఫసిఫిక్ కాన్ ఫరెన్స్ ఆఫ్ జర్మన్ బిజినెస్ లో ప్రధాని మాట్లాడుతూ.. రాబోయే 25ఏళ్లకు వికసిత్ భారత్ కోసం రోడ్ మ్యాప్ రూపొందించామని తెలిపారు. ఈ సందర్భంగా.. ఓ గుడ్ న్యూస్ వెల్లడించారు. ఇందులో భాగంగా... నైపుణ్యం కలిగిన భారత శ్రామిక శక్తి కోసం వీసాల సంఖ్యను పెంచిందని ప్రధాని మోడీ తాజాగా వెల్లడించారు. అవును... భారతీయ కార్మికులకు ఇచ్చే స్కిల్డ్ లేబర్ వీసాలను భారీగా పెంచుతూ జర్మనీ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. గతంలో కేవలం 20,000 గా ఉండే నైపుణ్యం కలిగిన లేబర్ వీసాల సంఖ్యను ఏటా 90,000 పెంచిది. ఈ విషయాన్ని తాజాగా మోడీ వెల్లడించారు. "ఫోకస్ ఆన్ ఇండియా" పేరిట ఒక పత్రాన్ని విడుదల చేసిందని అన్నారు. ఇదే క్రమంలో... భారత శ్రామిక శక్తిపై జర్మనీ ఉంచిన విశ్వాసం అద్భుతమని.. ఈ నిర్ణయం ఆ దేశ వృద్ధికి దోహదం చేస్తుందని మోడీ తెలిపారు. ఈ సందర్భంగా భారత్, జర్మనీ భాగస్వామ్యం కేవలం లావాదేవీలకే పరిమితం కాదన్న.. రెండు బలమైన ప్రజాస్వామిక పరివర్తన భాగస్వామ్యాన్ని కలిగి ఉన్నాయని మోడీ వెల్లడించారు. ఇదే సమయంలో... ప్రస్తుతం ప్రపంచంలో నెలకొన్న ఉద్రిక్తతలు, అనిశ్చితిలో ఉన్న సమయంలో ఇరు దేశాల వ్యూహాత్మక బంధం బలోపేతమవుతోందని చెప్పిన భారత ప్రధాని నరేంద్ర మోడీ.. శాంతి కోసం భారత్ సాధ్యమైనంత సహకారం అందించేందుకు ఎప్పుడూ సిద్ధంగానే ఉంటుందని అన్నారు. ప్రధానంగా... భారతదేశపు డైనమిక్స్, జర్మనీ ఖచ్చితత్వం కలిసినప్పుడు.. భారతదేశపు ఆవిష్కరణలు, జర్మనీ ఇంజినీరింగ్ కలిసినప్పుడు.. ఇండో - పసిఫిక్ మొత్తం ప్రపంచానికి మంచి భవిష్యత్తు నిర్ణయించబడుతుందని ప్రధాని మోడీ ఆశాభావం వ్యక్తం చేశారు. కాగా... ఫెడరల్ లేబర్ మినిస్ట్రీ ప్రకారం ఈ ఏడాది ఫిబ్రవరి నాటికి జర్మనీలో సుమారు 1.37 లక్షల మంది భారతీయులు స్కిల్ జాబుల్లో పనిచేస్తున్నరని తెలిపింది.

## రూ.6 వేల కోట్ల విద్యుత్ భారాన్ని ప్రజలపై నెట్టేయడానికి ప్రభుత్వం సిద్ధమైంది






అమరావతి: ఆంధ్రప్రదేశ్‌లోని కూటమి ప్రభుత్వం 6 వేల కోట్ల రూపాయల విద్యుత్ భారాన్ని ప్రజలపై నెట్టేయడానికి సిద్ధమైందని ఏపీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల అన్నారు. అమరావతిలో షర్మిల మీడియా సమావేశంలో మాట్లాడారు. వైసీపీ చార్జీలు పెంచితే తప్పుబట్టిన చంద్రబాబు నాయుడు మరి ఇప్పుడెందుకు ప్రజలపై భారం వేస్తున్నారని ఆమె నిలదీశారు. కూటమి అధికారంలోకి వస్తే ఛార్జీలు పెంచబోమని చంద్రబాబు ఇచ్చిన హామీ ఏమైందని ఆమె ప్రశ్నించారు. డిస్కంలపై భారం పడితే ప్రభుత్వం చెల్లించాలని, ప్రజలపై భారం మోపవద్దని అన్నారు. అన్నింటికీ గత వైసీపీ పేరు చెప్పి కాలం గడుపుతున్నారని, వైసీపీకి చంద్రబాబు పాలనకు తేడా ఏంటని నిలదీశారు. విద్యుత్ చార్జీలు ఎందుకు తగ్గట్లేదని, ఇప్పుడు చంద్రబాబే సీఎం కదా అని అన్నారు. ఏం అడిగినా గత ప్రభుత్వ పేరు చెబుతున్నారని షర్మిల తెలిపారు. సూపర్ సిక్స్ హామీలను ఎందుకు అమలు చెయ్యడం లేదని ప్రశ్నించారు. చిన్న చిన్న హామీలే అమలు చేయలేకపోతే పెద్దవి ఎలా అమలు చేస్తారని అన్నారు. వైసీపీకి వచ్చిన చెడ్డ పేరే ఇప్పటి ప్రభుత్వానికి రాబోతుందని, ఉచిత ఇసుకలో ఉచితం లేదని, ఇతర చార్జీల పేరుతో మరింత రేట్లు పెరిగాయని తెలిపారు.

## మహారాష్ట్ర ఎన్నికల్లో పోటీకి కాంగ్రెస్ రెండో జాబితా



ముంబై: మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ కోసం కాంగ్రెస్ పార్టీ రెండో జాబితా ప్రకటించింది. మరో 23 మంది అభ్యర్థుల పేర్లను ఖరారు చేసింది. కాంగ్రెస్ సెంట్రల్ ఎలక్షన్ కమిటీ (సీఈసీ) సమావేశం తర్వాత రెండో జాబితాను శనివారం విడుదల చేసింది. కాంగ్రెస్, శివసేన (యూబీటీ) మధ్య వివాదంగా మారిన నాగ్‌పూర్ సౌత్ సీటు కాంగ్రెస్‌కు దక్కింది. ఈ నియోజకవర్గం నుంచి గిరీష్ కృష్ణరావు పాండవ్ బరిలోకి దిగనున్నారు. కాగా, తొలి జాబితాలో 48 మంది అభ్యర్థులను కాంగ్రెస్ ప్రకటించింది. వీరిలో 25 మంది సిట్టింగ్ ఎమ్మెల్యేలు. తాజాగా 23 మందితో రెండో జాబితా రిలీజ్ చేసింది. దీంతో కాంగ్రెస్ పార్టీ ఇప్పటి వరకు 71 మంది అభ్యర్థులను ప్రకటించింది. మరోవైపు మహారాష్ట్రలో ప్రతిపక్ష కూటమి అయిన మహా వికాస్ అఘాడి (ఎంవీఏ)లో ఎలాంటి విభేదాలు లేవని కాంగ్రెస్ పార్టీ స్పష్టం చేసింది. శనివారం సాయంత్రంలోగా భాగస్వామ్య పక్షాల మధ్య తుది సీట్ల పంపకం ఖరారవుతుందని పేర్కొంది. కాగా, మహారాష్ట్రలోని 288 అసెంబ్లీ స్థానాలకు ఒకే విడతలో నవంబర్ 20న పోలింగ్ జరుగనున్నది.

## తెల్లబోతున్న తెల్లబంగారం..

### దళారుల చేతిలో చిత్తవుతున్న పత్తి రైతు




హైదరాబాద్: పత్తి కొనుగోళ్లపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పందించారు. తెల్లబంగారం తెల్లబోతున్నదని, రైతు ఆగమైతుంటే ప్రభుత్వం పత్తాలేదని విమర్శించారు. బోనస్ దేవుడెరుగు, మద్దతు ధరకే దిక్కులేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. దళారుల చేతిలో పత్తి రైతు చిత్తవుతున్నాడని ఆవేదన వ్యక్తం చేశారు. సీసీఐ కొర్రీలు పెట్టి, సాకులు చూపెట్టి కొనుగోళ్లు నిలిపివేసిందన్నారు. క్వింటాలుకు రూ.500 బోనస్ ఇస్తామని రైతు డిక్లరేషన్‌లో చెప్పి, ఇప్పుడు ఉలుకూ పలుకూ లేకుండా కాంగ్రెస్ సర్కారు కూర్చున్నదని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో వరి తర్వాత రెండో అతిపెద్ద పంటైన పత్తి కొనుగోలు విషయంలో రాష్ట్ర ప్రభుత్వానికి చొరవ లేదు, శ్రద్ధలేదని మండిపడ్డారు. ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలన్న బుద్ధిలేదని విమర్శించారు. ఇప్పటికే దొడ్డు వడ్లకు బోనస్ ఎగ్గొట్టి దగా చేశారని, సన్నాలకు షరతులు పెట్టి కొర్రీలు వేస్తున్నారని చెప్పారు. ఇప్పుడు పత్తి రైతును కూడా చిత్తు చేస్తున్నారని దుయ్యబట్టారు. కర్షక ద్రోహి కాంగ్రెస్ అని, రైతు డిక్లరేషన్ ఒక బోగస్ అని చెప్పారు..

మిగతా..2లో

## రెండో విడత నామినేటెడ్ పదవులు సిద్ధం..!!




2లో

- ఏపీలో నామినేటెడ్ పదవుల భర్తీ పైన కసరత్తు
- దీపావళి లోగా రెండో విడత జాబితా ప్రకటన చేయాలనే ఆలోచన
- రెండో లిస్టులో మూడు పార్టీల నుంచి 40 మందికి అవకాశం
- మొదటి దశలో దాదాపు 21 కార్పొరేషన్ ఛైర్మన్ పదవులు
- 2019 నుంచి 2024 వరకు కష్టపడిన కార్యకర్తలకు ప్రాధాన్యత దక్కేలా ఎంపిక

# ఆ రెండింటి జోలికి వెళ్లొద్దు...

### పార్టీ నేతలకు చంద్రబాబు మరోసారి స్ట్రాంగ్ వార్నింగ్

- టీడీపీ సభ్యత్వ కార్డు ఉంటే సమాజంలో ఓ గౌరవం ఉంటుంది
- మంగళగిరిలో టీడీపీ సభ్యత్వ నమోదును ప్రారంభించిన బాబు
- మద్యం, ఇసుక వ్యవహారంలో ఎవరూ జోక్యం చేసుకోవద్దని హెచ్చరిక
- ఎవరైనా ఇసుక దందా చేస్తే తిరుగుబాటు చేయాలని కార్యకర్తలకు సూచన
- అలాగే మద్యం కూడా ఎమ్మార్పీ ధరలకే విక్రయించాలని ఆదేశం



అమరావతి: ఏపీ ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు మంగళగిరిలోని పార్టీ ప్రధాన కార్యాలయంలో టీడీపీ సభ్యత్వ నమోదు కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, టీడీపీ సభ్యత్వ కార్డు ఉంటే సమాజంలో ఓ గౌరవం ఉంటుందని పేర్కొన్నారు. టీడీపీ రాకముందు తెలుగు వారికి సరైన గుర్తింపు లేదని అన్నారు. తెలుగుదేశం పార్టీ ఒక రాజకీయ విశ్వవిద్యాలయం వంటిదని, అనేకమంది నేతలను తయారుచేసిన పార్టీ అని అభివర్ణించారు. కార్యకర్తల కోసం శిక్షణ తరగతులు నిర్వహించడమే కాకుండా, ప్రత్యేకంగా స్కూల్ ఏర్పాటు చేసి డిగ్రీలు ఇచ్చిన పార్టీ తెలుగుదేశం పార్టీ అని చంద్రబాబు స్పష్టం చేశారు. జాతీయ భావంతో ముందుకు వెళుతూ ప్రతిభకు పెద్దపీట వేసిన పార్టీ టీడీపీ... జాతీయస్థాయిలో టీడీపీ పోషించిన కీలకపాత్రలు మరే పార్టీకి సాధ్యం కాలేదు అని వివరించారు. పార్టీ కార్యక్రమాలకు టెక్నాలజీని అనుసంధానం చేస్తున్నామని, ఎవరికి పదవి ఇచ్చినా అన్ని జాగ్రత్తలు తీసుకుని, అన్ని అంశాలు పరిశీలించాకే ఇస్తానని చంద్రబాబు వెల్లడించారు. మిగతా..2లో



## పవన్ ఆదేశాలు... సరస్వతి పవర్ సంస్థ భూముల్లో అధికారుల సర్వే

- పల్నాడు జిల్లా దాచేపల్లి, మాచవరం మండలాల్లో వైఎస్ జగన్‌కు చెందిన సరస్వతి పవర్ సంస్థకు 1515.93 ఎకరాల భూమి
- జగన్-షర్మిల ఆస్తుల పంపకం వ్యవహారంలో తెరపైకి సరస్వతి పవర్ సంస్థ పేరు
- ఈ సంస్థకు చెందిన భూముల్లో అటవీ భూములు ఉన్నాయని కథనాలు
- సమగ్ర నివేదిక ఇవ్వాలంటూ మంత్రి పవన్ కల్యాణ్ ఆదేశాలు మిగతా..2లో

## వయనాడ్ ప్రజలకు ప్రియాంక గాంధీ బహిరంగ లేఖ

వయనాడ్ : వయనాడ్ లోక్ సభ నియోజకవర్గం ప్రజలకు ఏఐసీసీ అగ్రనాయకురాలు ప్రియాంక గాంధీ బహిరంగ లేఖ రాశారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా "నా ప్రియమైన వయనాడ్ సోదర, సోదరీమణులారా" అంటూ లేఖను పోస్ట్ చేశారు. వయనాడ్ నుంచి ఆమె కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్నారు. నేను మొదటిసారి ఎన్నికల్లో పోటీ చేస్తుండవచ్చు... కానీ ప్రజల తరఫున పోరాటం చేయడం కొత్త కాదు అని అందులో పేర్కొన్నారు. కొన్ని నెలల క్రితం తాను, తన సోదరుడు రాహుల్ గాంధీ మండక్కై, చూరాల్‌మల వెళ్లామని గుర్తు చేసుకున్నారు. ప్రకృతి సృష్టించిన బీభత్సాన్ని కళ్లారా చూశానన్నారు. ఆ కష్టాల నుంచి బయటపడి మీరు ముందుకు కదిలిన తీరు స్ఫూర్తిదాయమని పేర్కొన్నారు. ప్రజాప్రతినిధిగా పోటీ చేయడం నాకు కొత్త కావొచ్చు... కానీ ఎప్పుడూ ప్రజల తరఫున గళం వినిపిస్తూనే ఉన్నాను అని వెల్లడించారు. ఈ కొత్త ప్రయాణంలో తనకు వయనాడ్ ప్రజలు మార్గదర్శకంగా నిలుస్తారని భావిస్తున్నానని ప్రియాంక పేర్కొన్నారు.

## ఝార్ఖండ్ ఎన్నికల బ్రాండ్ అంబాసిడర్‌గా ధోనీ

ఝార్ఖండ్ : ఝార్ఖండ్ ఎన్నికలకు బ్రాండ్ అంబాసిడర్‌గా టీమిండియా మాజీ కెప్టెన్ మహేంద్ర సింగ్ ధోనీ ఎంపికయ్యారు. ఈ మేరకు ఆ రాష్ట్ర చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ కె.రవికుమార్ ప్రకటించారు. స్వీప్ (సిస్టమాటిక్ ఓటర్స్ ఎడ్యుకేషన్ అండ్ ఎలక్టోరల్ పార్టిసిపేషన్) కార్యక్రమం కింద ఓటర్లలో అవగాహన కలిగించేందుకు మహీ తోడ్పాటు అందిస్తారని ఆయన తెలిపారు. అలాగే ఎన్నికల ప్రచారంలో తన ఫొటోను వాడుకునేందుకు కూడా ఎంఎస్‌డీ అంగీకరించినట్లు ఈసీ వెల్లడించింది. ఇదిలాఉంటే.. వచ్చే ఏడాది జనవరి 5తో ఝార్ఖండ్ అసెంబ్లీ గడువు ముగియనుంది. దాంతో ఈ నవంబర్‌లో అక్కడ ఎన్నికలు జరగనున్నాయి. ఇప్పటికే ఎన్నికల కమిషన్ షెడ్యూల్ కూడా విడుదల చేసింది. ఇక 81 అసెంబ్లీ స్థానాలు కలిగిన ఝార్ఖండ్ లో రెండు విడతల్లో ఎన్నికలు జరగనున్నాయి. నవంబర్ 13న తొలి విడతలో 43 స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయి. మిగిలిన 38 స్థానాలకు నవంబర్ 20న ఎన్నికలు ఉంటాయి. నవంబర్ 23న ఫలితాలు వెల్లడవుతాయి. ఈసారి ఎన్నికల కోసం 29,562 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు ఎన్నికల కమిషన్ వెల్లడించింది. కాగా, రాష్ట్రంలో మొత్తం ఓటర్ల సంఖ్య 2.6 కోట్లు.

## మహారాష్ట్ర ఎన్నికలు.. మోదీ, షాతో సహా 40 మందిని స్టార్ క్యాంపెయినర్లుగా ప్రకటించిన బీజేపీ

మహారాష్ట్ర : త్వరలో మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో స్టార్ క్యాంపెయినర్లను బీజేపీ ప్రకటించింది. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర మంత్రులు అమిత్ షా, జేపీ నడ్డా, రాజ్‌నాథ్ సింగ్, నితిన్ గడ్కరీ, శివరాజ్ సింగ్ చౌహాన్, అస్సాం సీఎం హిమంత బిశ్వ శర్మ, యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్ సహా మొత్తం 40 మంది పేర్లను ప్రకటించింది. మహారాష్ట్ర లో మొత్తం 288 స్థానాలకు ఒకే విడతలో ఎన్నికలు నిర్వహించనున్న విషయం తెలిసిందే. నవంబర్ 20న ఎన్నికలు నిర్వహించి.. 23న ఫలితాలు వెల్లడించనున్నారు. రాష్ట్రంలో మొత్తం 9 కోట్ల 63 లక్షల మంది ఓటర్లు ఉండగా.. లక్షా 186 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు ఈసీ ఇప్పటికే ప్రకటించింది. ఇక నవంబర్ 26తో మహారాష్ట్ర అసెంబ్లీ గడువు ముగియనుంది. ఇక లోక్‌సభ ఎన్నికల తర్వాత ఎన్డీఏ, ఇండియా కూటములు ఎదుర్కొంటున్న అతి పెద్ద సవాల్ ఇది. మహారాష్ట్రలో ఈసారి నేరుగా అధికారాన్ని దక్కించుకొని ప్రజా మద్దతు తమకే ఉందని నిరూపించుకునేందుకు బీజేపీ, శివసేన, ఎన్సీపీతో కూడిన మహాయుతి ప్రయత్నం చేస్తోంది. మరోవైపు పార్టీల్లో చీలకలతో కోల్పోయిన అధికారాన్ని తిరిగి పొందాలని కాంగ్రెస్, శివసేన(ఉద్ధవ్), ఎన్సీపీ(శరద్ పవార్)తో కూడిన మహా వికాస్ అఘాడీ పట్టుదలగా ఉంది. దీంతో ఈ ఎన్నికలు ఆసక్తికరంగా మారాయి.

## హైదరాబాద్ నగరంలో డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉంది..

హైదరాబాద్: ముషీరాబాద్ నియోజకవర్గం అడిక్ మెట్ డివిజన్, ముషీరాబాద్ డివిజన్ లలో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. హైదరాబాద్ విషయంలో హైలెవల్ మీటింగ్ ఏర్పాటు చేసి కావాల్సిన నిధులు మంజూరు చేసి నగరాన్ని రక్షించాలని సీఎం రేవంత్ ను కోరుతున్నాను.. దురదృష్టవశాత్తు గత కొన్నిరోజులుగా క్రాంటాక్టర్లకు బిల్లులు రావడం లేదు.. మంజూరు అయిన పనులకు టెండర్లను పిలిస్తే క్రాంటాక్లర్లు ముందుకు రావడం లేదు అని ఆయన అసహనం వ్యక్తం చేశారు. కార్మికులకు జీతాలు రాక ఇబ్బందులు పడుతున్నారు.. చిన్నపాటి వర్షం పడితే డ్రైనేజీ వాటర్ ఇండ్లలోకి రావడంతో ప్రజలు అనేక రకాల ఇబ్బందులు పడుతున్నారు.. హైదరాబాద్ నగరంలో డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉంది.. అనేక బస్తీలు, హైదరాబాద్ చుట్టుపక్కల కాలనీలలో ఓపెన్ డ్రైనేజీ ఉంది.. ఇంత వరకు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ లేదని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి పేర్కొన్నారు. ఇక, రాష్ట్ర ప్రభుత్వం స్పందించి తక్షణమే చర్యలు తీసుకోకపోతే రానున్న రోజుల్లో డ్రైనేజీ వ్యవస్థ స్తంభించిపోయే అవకాశం ఉందని కిషన్ రెడ్డి తెలిపారు. లక్షా యాభై వేల కోట్లతో మూసీ నది బ్యూటిఫికేషన్ చేస్తామని ముఖ్యమంత్రి పదే పదే చెప్తున్నారు.. హైదరాబాద్ కు మూసీ బ్యూటిఫికేషన్ అవసరమే కానీ.. పేదవాళ్ల ఇండ్లను తొలగించకూడదని డిమాండ్ చేశారు. బస్తీలల్లో డ్రైనేజీ సమస్యను పరిష్కారం చేయాలి.. ప్రపంచంలో వేగవంతంగా అభివృద్ధి చెందుతున్న నగరాల్లో హైదరాబాద్ ఒకటి.. పారిశ్రామిక రంగం, ఐటీ, ఫార్మా, డిఫెన్స్, హెల్త్ సెక్టార్, విద్యారంగాల్లో హైదరాబాద్ వేగవంతంగా ముందుకెళ్తుందని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి చెప్పారు.

## మూసీ నిర్వాసితుల పిల్లలకు ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మిస్తాం

హైదరాబాద్ : హైటెక్స్‌లో NEREDCO ఏర్పాటుచేసిన ప్రాపర్టీ షోలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. హైదరాబాద్ నగరంలో.. జరుగుతున్న అభివృద్ధిపై కొన్ని నెలలుగా కావాలనే కొందరు విష ప్రచారం చేస్తున్నారని, హైదరాబాద్ నగర అభివృద్ధికి పదివేల కోట్లు కేటాయించాము.. ఇది క్యాపిటల్ ఎక్స్పెండిచర్ మాత్రమే అని ఆయన అన్నారు. మంచినీటి ఎద్దడి లేకుండా గోదావరి, కృష్ణ ,మంజీరా నదుల నుంచి తాగునీరు అందిస్తున్నామని, కాలుష్య డ్రైనేజీలు మరమ్మతులు చేసేందుకు 39 ఎస్టీపీలు మంజూరు చేశామని ఆయన అన్నారు. మూసీ నిర్వాసితులకు అద్భుతమైన జీవితాన్ని ఇవ్వాలని ఆలోచనలతో సీఎం, రాష్ట్ర ప్రభుత్వం మొత్తం ఉందన్నారు భట్టి విక్రమార్క. మూసీ నిర్వాసితులకు అక్కడే అద్భుతమైన టవర్స్ నిర్మిస్తాం.. వారు సకల సౌకర్యాలతో ఉండేలా ఏర్పాట్లు చేస్తామని, మూసీ నిర్వాసితుల పిల్లలకు ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మిస్తామని ఆయన తెలిపారు. నిర్వాసితులైన డ్వాక్రా మహిళలకు 1000 కోట్ల వడ్డీ లేని రుణాలు ఇస్తాం.. చిన్న తరహా పరిశ్రమలు ఏర్పాటు చేసి ఉపాధిని కల్పిస్తామని ఆయన పేర్కొన్నారు. హైడ్రా అనుమతులు ఇవ్వదు. హైడ్రా పై కుట్రపూరితంగా విష ప్రచారం చేస్తున్నారు. జీహెచ్ఎంసీ, హెచ్ఎండీఏ, డీటీసీ వంటి ప్రభుత్వ సంస్థలు అనుమతులు ఇస్తాయని ఆయన అన్నారు. భారతదేశంలో భవిష్యత్తు హైదరాబాద్‌దే అని, మూసీ పునర్జీవనం,ఆర్ఆర్ఆర్ 30 వేల ఎకరాలలో అద్భుతమైన ఫ్యూచర్ సిటీనీ నిర్మిస్తున్నాం. ఎయిర్ పోర్ట్ నుంచి 30 నిమిషాల్లో ఫ్యూచర్ సిటీకి చేరుకోవచ్చు. అక్కడ ప్రపంచ స్థాయి యూనివర్సిటీ, క్రికెట్ స్టేడియం, ఏ1 ప్రాజెక్టులు చేపడుతున్నాం. 30 వేల ఎకరాల్లో 15 వేల ఎకరాలు గ్రీన్ బెల్ట్ గా ఉంటుందన్నారు భట్టి విక్రమార్క. రియల్టర్లకు బ్యాంకర్లతో ఉన్న సమస్యలపై మేము మాట్లాడం.. త్వరలో ఎస్ఎల్‌బిసి సమావేశం ఏర్పాటు చేసి స్పష్టత ఇస్తామని, అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికల మూలంగా రిజిస్ట్రేషన్లలో స్తబ్దత ఏర్పడింది.. ప్రస్తుతం రిజిస్ట్రేషన్లు ఊపందుకున్నాయన్నారు భట్టి విక్రమార్క.

## తెల్లబోతున్న తెల్లబంగారం..

మొదటి పేజి తరువాయి

'తెల్ల బంగారం తెల్లబోతున్నది, బోనస్ దేవుడెరుగు..మద్దతు ధరకే దిక్కులేదు, పత్తి రైతు దళారుల చేతిలో చిత్తవుతున్నాడు, సీసీఐ కొర్రీలు పెట్టి..సాకులు చూపెట్టి కొనుగోళ్లు నిలిపేసింది, రైతన్న ఆగమైతుంటే..పట్టించుకోవాల్సిన ప్రభుత్వం పత్తా లేదు, క్వింటాలుకు రూ.500 బోనస్ ఇస్తామని రైతు డిక్లరేషన్‌లో చెప్పి.., ఇప్పుడు ఉలుకూ పలుకూ లేకుండా కూర్చున్నది కాంగ్రెస్ సర్కారు. రాష్ట్రంలో వరి తర్వాత రెండో అతిపెద్ద పంట పత్తి.. కీలకమైన కాటన్ కొనుగోలు విషయంలో రాష్ట్ర ప్రభుత్వానికి చొరవ లేదు.. శ్రద్ధలేదు.. ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలన్న బుద్ధిలేదు. ఇప్పటికే..దొడ్డు వడ్లకు బోనస్ ఎగ్గొట్టి దగా చేసారు..సన్నాలకు షరతులు పెట్టి కొర్రీలు వేస్తున్నారు..పత్తి రైతును కూడా చిత్తు చేస్తున్నారు. కర్షక ద్రోహి కాంగ్రెస్..రైతు డిక్లరేషన్ బోగస్.' అంటూ కేటీఆర్ ట్వీట్ చేశారు.

## ఆ నాలుగు పదాలే సామాన్యుల వ్యథలకు నిలువుటద్దం : రాహుల్‌గాంధీ



ఢిల్లీ: లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడు, కాంగ్రెస్ ఎంపీ రాహుల్‌గాంధీ ఇటీవల ఢిల్లీలో ఓ బార్బర్ షాప్ కు వెళ్లారు. అక్కడ షేవింగ్ చేయించుకున్నారు. ఈ సందర్భంగా తనకు షేవింగ్ చేసిన అజిత్ అనే బార్బర్‌తో రాహుల్‌గాంధీ ముచ్చటించారు. బార్బర్ తన సాధకబాధకాలను రాహుల్‌గాంధీతో పంచుకున్నాడు. రోజంతా కష్టపడి పనిచేసినా 'ఏమి మిగలడం లేదు (కుచ్ నహీ బచ్‌తా హై)' సార్ అని చెప్పాడు. బార్బర్‌తో సంభాషణలకు సంబంధించిన వీడియోను ఇవాళ రాహుల్‌గాంధీ తన అధికారిక ఎక్స్ ఖాతాలో పోస్టు చేశారు. బార్బర్ అజిత్ చెప్పిన 'కుచ్ నహీ బచ్‌తా హై' అనే నాలుగు పదాల మాట దేశంలోని పేద, మధ్యతరగతి ప్రజల కష్టాలకు నిలువుటద్దమని తన సోషల్ మీడియాలో పోస్టులో రాహుల్‌గాంధీ పేర్కొన్నారు. దేశంలో పెరుగుతున్న ధరలతో మంగలివాడి నుంచి చెప్పులు కుట్టేవాడి వరకు, కుమ్మరి వాడి నుంచి వడ్రంగి వరకు అందరి సంపాదన పడిపోతున్నదని ఆయన ఆవేదన వ్యక్తంచేశారు. పెరుగుతున్న ధరలతో సామాన్యులు దోపిడీకి గురవుతున్నారని అన్నారు. ఎన్డీఏ సర్కారు తీరుతో.. కష్టపడి పనిచేసి షాపులు పెట్టుకోవాలని, సొంత ఇళ్లు కట్టుకోవాలని, ఆత్మగౌరవంతో బతుకాలని సామాన్యులు కంటున్న కలలు కలలుగానే మిగిలిపోతున్నాయని రాహుల్‌గాంధీ ఆవేదన వెలిబుచ్చారు. ప్రజల బతుకులు బాగుపడాలంటే ప్రభుత్వాలు తీసుకొచ్చే కొత్త పథకాలు వారి ఆదాయాన్ని పెంచేవిగా ఉండాలని ఆయన అభిప్రాయపడ్డారు. రాహుల్‌గాంధీ బార్బర్‌తో మాట్లాడిన వీడియోను కాంగ్రెస్ పార్టీ కూడా సోషల్ మీడియాలో షేర్ చేసింది.

# ఆ రెండింటి జోలికి వెళ్లొద్దు...

మొదటి పేజి తరువాయి

టీడీపీ పనైపోయిందని గతంలో మాటలు వినిపించాయని, ఆ మాటలు అన్నవారు ఇప్పుడేమయ్యారు? అని ప్రశ్నించారు. ఇలాంటి వాళ్లతో మనం పోరాడాల్సి వస్తుందని ఊహించలేదు... గత ఐదేళ్ల కష్టాలు ఇప్పటికీ మర్చిపోలేకపోతున్నాం అని వ్యాఖ్యానించారు. మొన్నటి ఎన్నికల్లో మన స్ట్రయిక్ రేట్ ఓ చరిత్ర అని చంద్రబాబు చెప్పారు. సోషల్ రీఇంజినీరింగ్ చేశామని, అన్ని వర్గాలకు ప్రాధాన్యత ఇచ్చామని తెలిపారు.

### ఆ రెండింటి జోలికి వెళ్లొద్దు... పార్టీ నేతలకు చంద్రబాబు మరోసారి స్ట్రాంగ్ వార్నింగ్

మరోసారి పార్టీ నేతలు, కార్యకర్తలకు స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు. మద్యం, ఇసుక వ్యవహారంలో ఎవరూ జోక్యం చేసుకోవద్దని హెచ్చరించారు. ఎవరైనా ఇసుక దందా చేస్తే తిరుగుబాటు చేయాలని కార్యకర్తలకు సూచించారు. ఇసుక విధానంలోకి చొరబడి ప్రభుత్వానికి చెడ్డపేరు తేవాలని వైసీపీ కుట్ర చేస్తుందని బాబు పేర్కొన్నారు. అలాగే మద్యం కూడా ఎమ్మార్పీ ధరలకే విక్రయించాలని తెలిపారు. ఎవరైనా ఎమ్మార్పీ కంటే అధిక ధరలకు అమ్మితే కఠిన చర్యలు ఉంటాయన్నారు. గత వైసీపీ పాలనలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు అనేక ఇబ్బందులను ఎదుర్కొన్నారని, వారి త్యాగాలను గుర్తుంచుకుని సముచిత న్యాయం చేస్తామన్నారు. పార్టీ కోసం కష్టపడ్డ వారికే పదవులు ఇస్తున్నట్లు బాబు చెప్పుకొచ్చారు. ఇటీవల జరిగినవి ఎన్నికలు కాదని రాక్షసుడితో యుద్ధమని పేర్కొన్నారు. పార్టీకి గ్రామం నుంచి రాష్ట్రం వరకూ పటిష్టమైన యంత్రాంగం ఉందన్నారు. నాలుగు దశాబ్దాల్లో ఎన్నో సంక్షోభాలు దాటామని తెలిపారు. అలాగే పార్టీ ఆవిర్భావం నుంచి పేదల సంక్షేమం, అభివృద్దే లక్ష్యంగా పనిచేస్తున్నామని అన్నారు.



### రూ.100తో టీడీపీ సభ్యత్వం తీసుకోండి: నారా లోకేశ్

టీడీపీ సభ్యత్వ నమోదు కార్యక్రమంపై పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ వివరాలు తెలిపారు. తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులారా... పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం ప్రారంభమైంది అని వెల్లడించారు. ప్రతి ఒక్కరూ రూ.100తో టీడీపీ సభ్యత్వం తీసుకోవాలని పిలుపునిచ్చారు. తద్వారా రూ.5 లక్షల వరకు ప్రమాద బీమా, కుటుంబ సభ్యులకు విద్య, ఉద్యోగ, వైద్య సదుపాయం అందుతుందని వివరించారు. దేశంలో మరే ఇతర రాజకీయ పార్టీ చేయని రీతిలో కార్యకర్తల కోసం కోట్లాది రూపాయలు ఖర్చు చేసిన చరిత్ర మన తెలుగుదేశం పార్టీది అని లోకేశ్ పేర్కొన్నారు. సభ్యత్వం తీసుకోండి... తెలుగుదేశం పార్టీ కార్యకర్తనని ఘనంగా చాటండి అంటూ సోషల్ మీడియా ద్వారా పిలుపునిచ్చారు. టీడీపీ సభ్యత్వాన్ని మొబైల్ లేదా కంప్యూటర్ పై వాట్సాప్ ద్వారా https://bit.ly/4eK2Lj5 లింక్ ను ఉపయోగించి పొందవచ్చని, లేదా https://telugudesam.org/membership-2024-26/ వెబ్ సైట్ లింక్ ద్వారా ఆన్ లైన్లోనే తీసుకోవచ్చని లోకేశ్ వివరించారు. పాత సభ్యత్వాన్ని రెన్యువల్ చేసుకోవచ్చని తెలిపారు.

## పవన్ ఆదేశాలు... సరస్వతి పవర్ సంస్థ భూముల్లో అధికారుల సర్వే



అమరావతి: జగన్-షర్మిల ఆస్తుల పంపకం వ్యవహారంలో సరస్వతి పవర్ సంస్థ పేరు తెరపైకి వచ్చింది. పల్నాడు జిల్లా దాచేపల్లి వద్ద ఈ సంస్థకు చెందిన 1,515 ఎకరాల భూముల్లో అటవీ భూములు కూడా ఉన్నాయని కథనాలు వచ్చాయి. దీనిపై రాష్ట్ర డిప్యూటీ సీఎం, అటవీశాఖ మంత్రి పవన్ కల్యాణ్ స్పందించి, సరస్వతి పవర్ సంస్థకు చెందిన భూముల్లో ఎంత మేర అటవీ భూములు ఉన్నాయో పూర్తి వివరాలు ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. పవన్ ఆదేశాల నేపథ్యంలో, అధికార యంత్రాంగం రంగంలోకి దిగింది. పల్నాడు జిల్లా దాచేపల్లి, మాచవరం మండలాల్లోని సరస్వతి పవర్ సంస్థకు చెందిన భూముల్లో అధికారులు సర్వే చేపట్టారు. దాచేపల్లి డీఆర్వో ఆధ్వర్యంలో అటవీశాఖ సిబ్బంది ఈ సర్వేలో పాల్గొన్నారు. సర్వే అనంతరం అటవీశాఖ అధికారులు సమగ్ర నివేదిక రూపొందించి మంత్రి పవన్ కల్యాణ్ కు సమర్పించనున్నారు.

సరస్వతి పవర్ భూములపై అధికారులతో మాట్లాడిన పవన్ కల్యాణ్

ఏపీలో ప్రస్తుతం వైసీపీ అధినేత మాజీ సీఎం వైఎస్ జగన్, ఆయన సోదరి, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిలకు మధ్య ఆస్తుల వివాదం హాట్ టాపిక్‌గా ఉంది. వైఎస్ఆర్ కుటుంబ ఆస్తుల పంపిణీ అంశానికి సంబంధించి విమర్శలు, ప్రతి విమర్శలతో మాటల యుద్ధం జరుగుతుండటం చర్చనీయాంశంగా మారింది. ఈ తరుణంలో మరో ఆసక్తికర పరిణామం చోటుచేసుకుంది. పల్నాడు జిల్లా దాచేపల్లి, మాచవరం మండలాల్లో సరస్వతి పవర్ సంస్థకు చెందిన 1515.93 ఎకరాల్లో ప్రకృతి సంపద, వాగులు, వంకలు, కొండ భూములు ఉన్నాయనే వార్తలు వెలుగులోకి రావడం జరిగింది. దీంతో అటవీ, పర్యావరణ శాఖ మంత్రిగానూ ఉన్న డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ దీనిపై స్పందించారు. సరస్వతి పవర్ సంస్థకు చెందిన భూముల్లో ఎంత విస్తీర్ణంలో అటవీ భూములు ఉన్నాయనే దానిపై వివరాలతో నివేదిక ఇవ్వాలని అటవీ శాఖ అధికారులను, పల్నాడు జిల్లా యంత్రాంగాన్ని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఆదేశించారు. ఈ అంశంపై అధికారులతో పవన్ చర్చించారు. ఆ సంస్థకు చెందిన భూముల్లో ప్రభుత్వ భూములు, జల వనరులు, అటవీ భూములు ఏ మేరకు ఉన్నాయో సమగ్రంగా పరిశీలించాల్సిన అవసరం ఉందని అధికారులకు పవన్ స్పష్టం చేశారు. ఆ సంస్థ భూముల్లో వాగులు, వంకలు, కొండలు ఉన్నందున పర్యావరణ అనుమతులు ఏ విధంగా పొందారో కూడా తెలియజేయాలని పీసీబీని పవన్ ఆదేశించారు. ఈ అంశంపై అటవీ, రెవెన్యూ, పీసీబీ ఉన్నతాధికారులతో త్వరలో డిప్యూటీ సీఎం సమీక్షించనున్నట్లు వార్తలు వెలువడుతున్నాయి.

## రెండో విడత నామినేటెడ్ పదవులు సిద్ధం..!!



అమరావతి: ఏపీలో నామినేటెడ్ పదవుల భర్తీ పైన కసరత్తు జరుగుతోంది. రెండో విడత లిస్టు పైన చంద్రబాబు మిత్రపక్షాలతో చర్చిస్తున్నారు. దీపావళి లోగా రెండో విడత జాబితా ప్రకటన చేయాలనే ఆలోచన లో ఉన్నట్లు తెలుస్తోంది. తొలి విడత ప్రకటన తరువాత టీడీపీ లో కొందరు నేతల చేసిన వ్యాఖ్యలు వైరల్ అయ్యాయి. దీంతో, ఈ సారి మూడు పార్టీల్లోనూ సీట్లు త్యాగం చేసిన వారితో పాటుగా క్రియాశీలకంగా పని చేసిన వారికి ప్రాధాన్యత ఇవ్వాలని డిసైడ్ అయ్యారు.

రెండో లిస్టు పై కసరత్తు

ఏపీలో నామినేటెడ్ పోస్టుల రెండో విడత లిస్టు పై కసరత్తు కొనసాగుతోంది. రెండో లిస్టులో మూడు పార్టీల నుంచి 40 మందికి అవకాశం దక్కనుంది. మొదటి దశలో దాదాపు 21 కార్పొరేషన్ ఛైర్మన్ పదవులను చంద్రబాబు ఇచ్చారు. అదే విధంగా రెండో దఫా కూడా దాదాపు 40కి పైగా కార్పొరేషన్లు ఇవ్వాలని చంద్రబాబు భావిస్తున్నారు. టీటీడీ బోర్డు, వివిధ దేవాలయాల పాలక మండళ్లు, కుల సంఘాలకు సంబంధించిన ఛైర్మన్ పదవులు ఇస్తారని చెబుతున్నారు. పార్టీ నేతల నుంచి వచ్చిన దరఖాస్తులతో పాటుగా తన దగ్గర ఉన్న ఫీడ్ బ్యాక్ తీసుకుని నిర్ణయం చేస్తున్నారు.

### ఆచి తూచి ఎంపిక

పార్టీ అధికారం కోల్పోయిన తరువాత 2019 నుంచి 2024 వరకు కష్టపడిన కార్యకర్తలకు ప్రాధాన్యత దక్కేలా ఎంపిక ఉంటుందని చెబుతున్నారు. అందులో భాగంగా లిస్టు సిద్దం అయినట్లు తెలుస్తోంది. వడపోత తరువాత ప్రకటన చేయాలని నిర్ణయించారు. ఇదే సమయంలో జనసేన, బీజేపీ నుంచి లిస్టులు చంద్రబాబుకు అందాయి. వీరి పైన సర్వే టీమ్స్, బ్యాక్ ఆఫీస్ ద్వారా వచ్చిన సమాచారం ఆధారంగా తుది ఎంపిక చేస్తున్నారు. ఈ నెల 28 లేదా 29 తేదీల్లో రెండో విడత నామినేటెడ్ పదవులు ప్రకటిస్తారని సమాచారం.

### తుది జాబితా సిద్ధం

మొదటి లిస్ట్ లో మూడు కార్పొరేషన్ ఛైర్మన్ పదవులు జనసేనకు, ఒక కార్పొరేషన్ ఛైర్మన్ (20 సూత్రాల ఆర్థిక సంఘం) పదవిని బీజేపీకి కేటాయించారు. అదే దామాషా పద్ధతిలో రెండో విడతలోనూ ఆ రెండు పార్టీలకు అవకాశం కల్పించాలని చంద్రబాబు భావిస్తున్నారు. ఇప్పటికే ఆ పార్టీల దగ్గరి నుంచి పేర్లను కూడా సేకరించారు. ఇందులో పట్టాభి, దేవినేని ఉమా, కొమ్మాలపాటి శ్రీధర్, బుద్దా వెంకన్న లాంటి వారికి అవకాశం ఉంటుందని చెబుతున్నారు. జనసేన, బీజేపీ నుంచి సైతం ఆ పార్టీల నేతలు పేర్లు ఇప్పటికే సిఫార్సు చేసారు.

## ఎర్రబెల్లికి ఎర్త్ పెట్టడానికి రేవంత్ కు ప్లాన్ దొరికిందిగా?



హైదరాబాద్: తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన రాజకీయ ప్రత్యర్థులపై పగతో రగిలిపోతూ... అవకాశం కోసం ఎదురుచూస్తున్నారా లేదంటే... అవకాశాలే తన ప్రత్యర్థులను ఇరికించేందుకు రేవంత్ ముందుకు వచ్చేస్తున్నాయా... అనేది తెలియదు కానీ...జరుగుతున్న పరిణామాలు మాత్రం అంతిమ ఫలితం అదే అన్నట్లుగా మారుతున్నాయి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి - బహిరంగ అప్రకటిత ప్రత్యర్థి - జాబితాలో టాప్ లో ఉండే మాజీ మంత్రి, ప్రస్తుత బీఆర్ఎస్ నేత ఎర్రబెల్లి దయాకర్ రావు విషయంలో తాజాగా ఈ సీన్ తెరమీదకు వచ్చిందని అంటున్నారు. టీడీపీలో కొనసాగుతున్న సమయంలో తెలంగాణ టీడీపీ ఫోరం కన్వీనర్‌గా ఎర్రబెల్లి దయాకర్ రావు ఉండగా... అందులోని ఓ నేతగా రేవంత్ రెడ్డి ఉండేవారు. రేవంత్ జీవితంలో మాయని మచ్చగా మిగిలిపోయిన - ఓటుకు నోటు - కేసులో ఆయన రెడ్ హ్యాండెడ్‌గా దొరికిపోవడానికి... గులాబీ దళపతి కేసీఆర్ కు ఎర్రబెల్లి దయాకర్ రావు ఇచ్చిన సమాచారమే కారణమని... పార్టీలోని పరిణామాలను కేసీఆర్ కు తెలియజేసి తన జీవితాన్ని అంధకారంలోకి నెట్టాడని రేవంత్ తన సన్నిహితుల వద్ద వ్యాఖ్యానించినట్లు గతంలో వార్తలు వచ్చాయి. అలా, రేవంత్ రెడ్డికి బహిరంగ అప్రకటిత ప్రత్యర్థుల జాబితాలో ఎర్రబెల్లి టాప్ లో ఉంటారు. అలాంటి ఎర్రబెల్లి విషయంలో తాజాగా రేవంత్ కు ఓ సూపర్ చాన్స్ దొరికిందని టాక్ నడుస్తోంది. తెలంగాణలో తాజాగా ఎన్‌ఫోర్సమెంట్ డైరెక్టరేట్ చేస్తున్న విచారణ సంచలనంగా మారుతోంది. ఐఏఎస్ అధికారి అమోయ్ కుమార్ రంగారెడ్డి జిల్లా కలెక్టర్ గా ఉన్నప్పుడు భూదాన్ భూముల అక్రమ కేటాయింపుల విషయంలో అక్రమాలకు పాల్పడినట్లు ఆరోపణలు ఉండగా, అమోయ్ కుమార్ ను ఈడీ విచారణ చేస్తోంది. రంగారెడ్డి జిల్లాలోని మహేశ్వరం మండలం నాగారంలో భూదాన్ భూములలో రూ.వందల కోట్ల విలువైన 42 ఎకరాలను అక్రమంగా బదిలీ చేసినట్లు, ఇందులో అక్రమాలు జరిగినట్లు పలు ఫిర్యాదులు వచ్చాయి. ఇందులో పోలీసులు కేసు నమోదు చేయడం కూడా జరిగింది. మరోవైపు ఈడీ విచారణ సైతం జరుగుతోంది. ఈ సమయంలో ఓ ఆసక్తికర వార్త వెలుగులోకి వచ్చింది. మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావుతో అమోయ్ కుమార్ కు సన్నిహిత సంబంధాలు ఉన్నట్లు సోషల్ మీడియాలో ప్రచారం జరుగుతోంది. ఎర్రబెల్లి మంత్రిగా ఉన్న సమయంలో వీరి మధ్య దోస్తీ ఏర్పడిందని పేర్కొంటున్నారు. కట్ చేస్తే తాజాగా ఈ విషయంలో సీఎం రేవంత్ రెడ్డి దూకుడుగా ముందుకు వెళ్లవచ్చంటున్నారు. ప్రభుత్వ భూముల బదలాయింపుపై రంగారెడ్డి కోర్టులో పిటిషన్ దాఖలవడం, పోలీసులు కేసు నమోదు చేసి విచారణ జరపడం, ఈడీ అమోయ్ కుమార్ పై దూకుడుగా ముందుకు వెళుతుండటంతో... రేవంత్ సైతం ఎర్రబెల్లికి అమోయ్ కుమార్ తో లింక్‌లు ఉన్నట్లు కన్ఫం అయితే కనుక పాత పగలు తీర్చుకోవడం ఖాయమని కొందరు నెటిజన్లు కామెంట్ చేస్తున్నారు.

## తెలంగాణలో బెటాలియన్ పోలీసుల నిరసన... తీవ్రంగా స్పందించిన డీజీపీ



హైదరాబాద్: తెలంగాణలో బెటాలియన్ పోలీసుల ఆందోళనపై డీజీపీ జితేందర్ స్పందించారు. ఈ ఆందోళనల వెనుక ప్రభుత్వ వ్యతిరేక శక్తులు ఉన్నాయనే అనుమానం కలుగుతోందన్నారు. సెలవులపై పాత పద్ధతినే కొనసాగిస్తామని చెప్పినప్పటికీ ఆందోళనలు కొనసాగించడం సరికాదన్నారు. తెలంగాణ రిక్రూట్ మెంట్ వ్యవస్థను అన్ని రాష్ట్రాలు అమలు చేస్తున్నాయని వెల్లడించారు. ఆందోళనలు చేస్తున్న వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఒకే పోలీస్ విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ వ్యాప్తంగా బెటాలియన్ పోలీసులు ఆందోళనకు దిగారు. ఈ నిరసనలో కానిస్టేబుళ్లతో పాటు వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. వరంగల్ జిల్లాలోని మామునూరులో 4వ బెటాలియన్ కానిస్టేబుళ్లు స్థానిక బెటాలియన్ కమాండెంట్ ఆఫీస్ వద్ద బైఠాయించారు. నల్గొండలో రూరల్ ఎస్పై గో బ్యాక్ అంటూ 12వ బెటాలియన్ కానిస్టేబుళ్లు నిరసన వ్యక్తం చేశారు. రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నంలో బెటాలియన్ కానిస్టేబుళ్లు, వారి కుటుంబ సభ్యులు నిరసన తెలిపారు. వారు సాగర్ రోడ్డు వద్ద ఆందోళన చేపట్టారు. కాగా, బెటాలియన్ పోలీసుల ఆందోళనపై బీఆర్ఎస్ నేతలు కేటీఆర్, హరీశ్ రావు ఎక్స్ వేదికగా స్పందించారు. తెలంగాణలో అద్భుతమైన ప్రభుత్వం ఉందని, పోలీసులకు వ్యతిరేకంగా పోలీసులే నిరసన తెలిపేలా ప్రభుత్వం ఉందని కేటీఆర్ ఎద్దేవా చేశారు. పోలీసులే కార్మికుల తరహాలో సమ్మె చేస్తున్నారని, ఇది సమ్మె కాని సమ్మె అంటూ హరీశ్ రావు ట్వీట్ చేశారు. బెటాలియన్ పోలీసుల ఆందోళనలకు సంబంధించిన వీడియోలను వారు ఎక్స్ వేదికగా పోస్ట్ చేశారు.

## ట్రోలింగ్ చేస్తే లీగల్ నోటీసులు ఇస్తా... నాకు దొరికితే బట్టలూడదీసి కొడతా




హైదరాబాద్: తాను అనని మాటలను అన్నట్లుగా ట్రోలింగ్ చేస్తే లీగల్ నోటీసులు ఇస్తానని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత జగ్గారెడ్డి హెచ్చరించారు. తనను ఇష్టారీతిన ట్రోలింగ్ చేస్తున్న వారు తనకు దొరికితే బహిరంగంగానే బట్టలు ఊడదీసి కొడతానని తీవ్రస్థాయిలో మండిపడ్డారు. తనపై, సీఎంపై, ఇతర కాంగ్రెస్ నేతలపై చేస్తున్న ట్రోలింగ్ పట్ల ఆయన తీవ్రంగా స్పందించారు. ఇటీవల కొంతమంది సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యలను వక్రీకరించి దుష్ప్రచారం చేస్తున్నారన్నారు. ముఖ్యమంత్రితో పాటు మంత్రుల మీద కూడా సోషల్ మీడియా వేదికగా అవాకులు, చెవాకులు పేలుతున్నారని జగ్గారెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ నాయకుల ప్రసంగాలను ఇష్టారీతిన ఎడిట్ చేసి ట్రోలింగ్ చేస్తున్నారని ఆరోపించారు. తాను ఓ మహిళా కలెక్టర్‌ను బూతులు తిట్టినట్లు సోషల్ మీడియాలో దారుణమైన పోస్టులు పెడుతున్నారన్నారు. కానీ తాను ఏ కలెక్టర్‌నూ దూషించలేదని జగ్గారెడ్డి వివరణ ఇచ్చారు. సోషల్ మీడియాలో తమపై జరుగుతున్న ప్రచారం సరికాదన్నారు. బీఆర్ఎస్ సోషల్ మీడియా ఓ దండుపాళ్యం బ్యాచ్‌లా తయారయిందని ఆగ్రహం వ్యక్తం చేశారు.

## నేడు ఘనంగా మంత్రి పొంగలేడు జన్మదిన వేడుకలు



టేకులపల్లి (గౌతమ్ న్యూస్): తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జన్మదిన సందర్భంగ టేకులపల్లి మండల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం లో ఈ రోజు ఉదయం 10:00 గంటలకు కేక్ కట్టింగ్ కార్యక్రమం ఉంటుందని అనంతరం మధ్యాహ్నం 12:00 గంటలకు "మహా అన్నదాన కార్యక్రమంకు ముఖ్య అతిధిగ ఇల్లందు నియోజకవర్గం శాసనసభ్యులు,కోరం కనకయ్య పాల్గొంటారని , కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు, మండల నాయకులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని.టేకులపల్లి మండల కాంగ్రెస్ కమిటీ వారు తెలియజేశారు.

## మర్రిగూడెం గ్రామంలో..పొలం బాట

### రూ,938 లకు నూతన విద్యుత్ కనెక్షన్. డి ఈ విజయ్ కుమార్



గార్ల (గౌతమ్ న్యూస్): గార్ల.. మండల పరిధి మర్రిగూడెం గ్రామంలో విద్యుత్ వినియోగం ప్రమాదాల నివారణ పై రైతులకు డి ఈ విజయ్ కుమార్ అవగాహన కల్పించారు. ఆదివారం మండల విద్యుత్ శాఖ మర్రిగూడెం గ్రామంలో నిర్వహించిన "పొలం బాట" కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగిస్తూ ప్రభుత్వం రూ 938 లకు నూతన విద్యుత్ కనెక్షన్ మంజూరు చేస్తున్నదని, ఈ అవకాశాన్ని వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అన్నదాతలు విద్యుత్ మోటార్లకు కెపాసిటర్లను అమర్చుకోవాలని, మోటార్లకు ఎర్తింగ్ తప్పనిసరిగా చేయాలని, నివాసాలలో ఎర్త్ కనెక్షన్ ఉండేటట్లు చూసుకోవాలన్నారు. సర్వీస్ వైర్లు ఇంటిలోని ఇనుప రేకు షెడ్డులకు దూరంగా ఉండేటట్లు జాగ్రత్త పడాలన్నారు. స్టార్టర్ల వినియోగంతో ట్రాన్స్ఫార్మర్లపై ఒకే పర్యాయం అధిక లోడ్ పడటం కారణంగా, అవి కాలిపోయే అవకాశాలు ఉన్నాయన్నారు. రైతులు స్వయంగా ట్రాన్స్ఫార్మర్లను రిపేరు చేయకూడదని. ఏదైనా సమస్య ఉంటే వెంటనే విద్యుత్ శాఖ సిబ్బందికి తెలపాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో డి డి ఈ పెరుమాళ్ళ విజయ్ కుమార్ తో పాటుగా ఏ,ఈ మహేంద్ర బాబు విద్యుత్ శాఖ సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

## వ్యాపారస్తులతో చర్చలు విఫలం కావడంతో సమ్మెలోకి టేకులపల్లి హమాలీ కూలీలు



టేకులపల్లి (గౌతమ్ న్యూస్): టేకులపల్లి మండలంలో హమాలీ కూలీ రేట్లు పెంచాలని జరిగిన చర్చలు విఫలమైనందున సమ్మె చేస్తున్నామని తెలియజేస్తూ వారు ఈ సందర్భంగా జరిగిన జనరల్ బాడీ సమావేశం లో సీపి ఐ ( ఎం ఎల్ ) న్యూడేమెక్రసి చంద్రన్న వర్గం జిల్లా కార్యదర్శి బాణోత్. ఊక్లా, న్యూడేమెక్రసి జిల్లా నాయకులు భూక్య. హర్ష్య, సిపిఐ (ఎం ) జిల్లా నాయకులు రేపాకుల. శ్రీనివాస్, మాట్లాడుతూ ప్రతి సంవత్సరం పెరిగిన నిత్యావసర వస్తువుల ధరల ప్రకారం కూలీ రేట్లు పెంచాలని గత రెండు ధపాలు గా అంటే 2020,2022 సంవత్సరం లో గత రెట్లు పై 9/ శాతం పెంచుకున్నాం అదే విధంగా ఈ సంవత్సరం కూడా పెంచాలని డిమాండ్ చేశాం కానీ ఈ సంవత్సరం రేట్లు పెంచుటకు అంగీకరించకుండా వ్యాపారస్తులు వెళ్లి పోవడం జరిగింది అన్నారు. ఈ సందర్భంగా కార్మికులు అందరూ 9 శాతం పెంచే వరకు సమ్మె లో కొనసాగుతున్నారు అని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హమాలీ ముఠా మేస్రీ లు బొడ. మంచా, భూక్య బాలాజీ, భూక్య. దళ్ సింగ్ , ప్రగతిశీల యువజన సంఘం పి వై ఎల్ తెలంగాణ రాష్ట్ర సహాయ కార్యదర్శి నోముల. భానుచందర్, న్యూడేమెక్రసి మండల నాయకులు భూక్య. నర్సింగ్, నాగేశ్వరరావు, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## టేకులపల్లి ఆన్లైన్ సర్వీసెస్ సొసైటీ నూతన కమిటీ ఎన్నిక!!






టేకులపల్లి (గౌతమ్ న్యూస్): టేకులపల్లి లో ఆన్లైన్ సర్వీసెస్ సొసైటీ నూతన కమిటీని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. టేకులపల్లిలో ఆన్లైన్ సర్వీసెస్ సొసైటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా సొసైటీ , అధ్యక్షుడిగా తోటకూరి సందీప్ కుమార్, ఉపాధ్యక్షుడిగా కటకోజుల సురేష్, కార్యదర్శిగా అన్నారపు సుధీర్, జాయింట్ సెక్రటరీగా పాలిత్య జుమ్మిలాల్ , కోశాధికారిగా రాయల, ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా మాలోత్ సంతోష్, ధరావత్ సాయి కృష్ణ, ధారావత్ దేవేందర్, బానోత్ వినోద్ కుమార్, సలహాదారులుగా కేశ వేణుగోపాలరావు, లీగల్ అడ్వైజర్ గా వెళ్ళదండి రామకృష్ణను కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకుంది.

## సిపిఎం బయ్యారం మండల కార్యదర్శిగా నంబూరి మధు



బయ్యారం,(గౌతమ్ న్యూస్): సిపిఎం 9వ బయ్యారం మండల మహాసభలు మండల కేంద్రంలోని బొందలపాటి ప్రసాద్ రావు నగర్, సీతారామ్ ఏచూరి ప్రాంగణంలో శనివారం జరిగాయి. ఈ మహాసభలలో నూతన మండల కమిటీ పది మందితో ఆ పార్టీ ఎన్నుకోబడిందని పార్టీ జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. బయ్యారం మండల కార్యదర్శిగా నంబూరి మధు ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు మండల కార్యదర్శితో పాటు మండల కమిటీ సభ్యులుగా తిరుపతిరావు, ఆనందరావు, వెంకన్న,చంటి, అంగిరేకుల నాగేశ్వరావు, ఎస్కెయాకూబ్, కడారి విజయ, వి.మోహన్ , పురుషోత్తం మండల మహాసభ ఏకగ్రీవంగా ఎన్నుకుందనీ తెలిపారు.ఈ మహాసభల్లో పార్టీ గత కార్యక్రమాల ను సమీక్షించుకొని భవిష్యత్ కార్యక్రమాలను రూపొందించుకోవడం జరిగిందని తెలిపారు.రానున్న రోజుల్లో పార్టీ స్థానిక సమస్యలైన బయ్యారం పెద్ద చెరువు అభివృద్ధి, బి.ఎన్ గుప్తా ప్రాజెక్ట్ అభివృద్ధి, ఉక్కు పరిశ్రమ ఏర్పాటుపై ఆందోళన నిర్వహించాలని తీర్మానించినట్లు తెలిపారు. అదే విధంగా మండలంలో పార్టీ విస్తృతపరచడానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని కోరారు.

## శంషాబాద్ మండల్ చౌదర్ గూడా గ్రామం లో డంపింగ్ యార్డ్ ఉపయోగం లేకుండా పోయింది

శంషాబాద్(గౌతమ్ న్యూస్): శంషాబాద్ మండలం చౌదరి గూడ గ్రామ పంచాయతీ పరిధిలోని పంచాయతీ కార్యదర్శి తడి చెత్త



పొడి చెత్త వేరు చేయడం లేదు గ్రామపంచాయతీ ట్రాక్టర్ లో సర్వే నంబర్190లో ఒక ప్రైవేట్ వ్యక్తి పొలంలో డంపింగ్ చేయడం జరుగుతుంది తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన డంపింగ్ యార్డ్ ఉపయోగం లేకుండా పోయింది తడి చెత్త పొడి చెత్త వేరు చేయవలసిన పంచాయతీ కార్యదర్శి తడి చెత్త పొడి చెత్త వేరు చేయకుండా గ్రామ పంచాయతీ కార్యదర్శి గారు ఉన్నారంటే ఉన్నత అధికారులు ఏం చేస్తున్నారు గ్రామంలో ఎక్కడ చూసినా తాగునీటి పైపుల లీకేజీలు నీరు కలుషితమై గ్రామంలో రోగాల బారిన పడే ప్రమాదం ఉంది పిచ్చి మొక్కలు చెత్తాచెదారం కారణంగా దోమలు



స్వైర్య విహారం చేస్తున్నాయి పచ్చదనం పరిశుభ్రత అంటే ఇదేనా పంచాయతీ కార్యదర్శి గారు మీరు మొద్దు నిద్ర నుండి లేవండి మీ విధులు మీరు నిర్వర్తించండి గ్రామాన్ని మురికివాడల చేద్దామనుకున్నారా గ్రామంలో పచ్చదనం పరిశుభ్రత లేదు గ్రామంలో ఎటు చూసినా రోడ్డుకు ఇరువైపులా పిచ్చి మొక్కలు చెత్తాచెదారం గ్రామ పంచాయతీ కార్యదర్శి పట్టించుకున్న పాపాన పోలేదు గ్రామంలో పరిశుభ్రత లేని కారణంగా డయేరియా మలేరియా చికెన్ గున్యా రోగాల బారిన పడే ప్రమాదం ఉంది మీకు గ్రామ సమస్యలు పట్టవా ఎస్సీ కాలనీలో బోరుబావి పక్కనే ఇందిరమ్మ కాలనీలో బోరుబావి పక్కనే పిచ్చి మొక్కలు మొలసిన అపరిశుభ్రత కారణంగా గ్రామస్తులు రోగాల బారిన పడే ప్రమాదం ఉంది గ్రామపంచాయతీ కార్యదర్శి గారు గ్రామ పంచాయతీకి ఎప్పుడు వస్తారో ఎప్పుడు వెళ్తారో తెలియడం లేదు పత్తాలేని పంచాయతీ కార్యదర్శి ఉన్నట్టా లేనట్టా గ్రామంలో పిచ్చి మొక్కలు చెత్త చెదారం కలుషిత తాగునీరు



తాగి గ్రామస్తులు రోగాల బారిన పడే ప్రమాదం ఉంది ఇప్పటికైనా ఉన్నత అధికారులు గ్రామ పంచాయతీ కార్యదర్శి పై విచారణ జరిపి చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజలు అందరి తరపున డిమాండ్ చేస్తున్నాను

## తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వమే అధికారికంగా సమాచార హక్కు చట్టం 2005 ఆవిర్భావ దినోత్సవాన్ని నిర్వహించాలి

### తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఆర్టిఐ కమిషనర్లను నియమించాలి ఆర్టిఐ కమిషనర్లను నియమించకపోతే రాష్ట్రాన్ని అగ్నిగుండంలా మారుస్తాం సెక్రటరియేట్ ను వేలాది మంది ఆర్టిఐ కార్యకర్తలతో ముట్టడిస్తాం జంగిటి శ్రీనివాస్ ముదిరాజ్ సమాచార హక్కు చట్టం వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు






హైదరాబాద్ బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్(గౌతమ్ న్యూస్): భారత దేశంలో అవినీతి అంతం కావాలంటే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సమాచార హక్కు చట్టాన్ని పకడ్బంద్దిగా అమలు చేయాలనీ సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు జంగిటి శ్రీనివాస్ ముదిరాజ్ అన్నారు. హైదరాబాద్ బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో సమాచార హక్కు చట్టం - 2005 అక్టోబర్ 12 న అమలోకి వచ్చిన రోజు సందర్భంగా సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు మరియు అవగాహన సదస్సు జరుపుకోవడం జరిగింది. సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ జాతీయ ప్రధాన కార్యదర్శి చంటి ముదిరాజ్, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు సూర స్రవంతి,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లం వెంకటేశం మరియు రాష్ట్ర కార్యదర్శి గుండెల రాయుడు ఆధ్వర్యంలో నిర్వహించగా. ఈ ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు మరియు అవగాహన సదస్సుకు సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు జంగిటి శ్రీనివాస్ ముదిరాజ్ ముఖ్యఅతిథిగా రావడం జరిగింది. ఈ సందర్భంగా జంగిటి శ్రీనివాస్ ముదిరాజ్ మాట్లాడుతూ ఆర్టిఐ కమిషనర్ ఆఫీస్ లో కమిషనర్ లు లేక వేల దరఖాస్తులు పెండింగ్లో ఉన్నాయి అని అన్నారు. కావున ప్రభుత్వం వెంటనే ఆర్టిఐ కమిషనర్లను నియమించాలి అని అన్నారు. సమాచార హక్కు చట్టాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆవిర్భావ దినోత్సవాలను అధికారికంగా నిర్వహించాలి అని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. అలాగే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆర్టీఐ కమిషనర్లను వెంటనే నియమించాలి నియమించకపోతే రాష్ట్రాన్ని అగ్నిగుండంలా మారుస్తాం మరియు సెక్రటేరియేట్ ను వేలాదిమంది ఆర్టిఐ కార్యకర్తలతో ముట్టడిస్తాం అని అన్నారు. తెలంగాణ లో వివిధ రకాల ప్రభుత్వ కార్యాలయలలో ఎన్నో ఆర్టీఐ దరఖాస్తులకు సరైన సమాధానాలు ఇవ్వకుండా ఆర్టీఐ కార్యకర్తలకు అధికారులు స్పందించక నిర్లక్ష్యం చేస్తూ దరఖాస్తులు వేలల్లో పెండింగ్ లో ఉన్నాయి అని అన్నారు. ఆర్టీఐ దరఖాస్తులకు స్పందించి తక్షణమే పరిష్కారం చేయాలని అన్నారు.

### ప్రజల చేత ఎన్నుకోబడ్డ నాయకులను సమాచార చట్టం క్రిందికి తీసుకురావాలి

ప్రజల చేత ఎన్నికైన రాజకీయ నాయకులను వారి సంపదను సమాచార హక్కు చట్టం క్రిందికి చేర్చాలని ప్రభుత్వంలో పని చేసే ప్రతి ఒక్కరి సమాచారం సమాచార హక్కు చట్టం లోకి ప్రభుత్వాలు తీసుకు రావాలని కోరారు. సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ జాతీయ ప్రధాన కార్యదర్శి చంటి ముదిరాజ్, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు సూర స్రవంతి,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లం వెంకటేశం మరియు రాష్ట్ర కార్యదర్శి గుండెల రాయుడు అధ్యక్షతన జరిగిన ఈ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు మరియు అవగాహన సదస్సులో,రాష్ట్ర అధ్యక్షులు ఎలిగేండ్ల వెంకటేష్, తెలుగు సినిమా హీరో కిరణ్ గారు,ఫిలిం అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి జి.వి.ఆర్, బిజెవైఎం రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు చింతల రాఘవేందర్ ముదిరాజ్,గంగా ప్రియ రెడ్డి , ఎడ్ల అనిత రెడ్డి,ముదిరాజ్ హక్కుల సాధన సమితి రాష్ట్ర యూత్ అధ్యక్షులు పడిగే ప్రశాంత్, సిరిసిల్లా జిల్లా అధ్యక్షులు గొరవేని సుమన్, గాజుల వినయ్ కుమార్, గుండెల భాను ప్రసాద్, రాసునూరి లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## పోరాజ్ పల్లి పిలదెల్ఫియా ప్రార్థన మందిరంలో క్రైస్తవ ఉపవాస దీక్షలు....

### 36వ రోజు ఉపవాస ప్రార్థన ఆరాధనలో సీనియర్ జర్నలిస్ట్ డాక్టర్ జానకిరామ్...

### బోర్న్ విటా, ఎనర్జీ డ్రింక్స్, మ్యాగి మసాల ప్యాకెట్లు, వాటర్ బాటిల్లు పంపిణీ చేసిన డాక్టర్ జానకిరామ్....










మెదక్,(గౌతమ్ న్యూస్): క్రైస్తవులు 40 దినములు ఉపవాస దీక్షలు చేసి ఏసు క్రీస్తును ఆరాధించి తరిస్తున్న తీరు అద్భుతం అమోఘం అపూర్వం అనంతం అని సీనియర్ జర్నలిస్ట్ డాక్టర్ జానకిరామ్ అన్నారు. ఆదివారం ఉదయం తూప్రాన్ మున్సిపల్ పరిధిలోని పోతరాజ్ పల్లి వద్ద ఉన్న పిలదేల్ఫియా చర్చ్ లోని క్రైస్తవులు 36వ ఉపవాస ప్రార్థన ఆరాధన కార్యక్రమంలో డాక్టర్ జానకిరామ్ ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. అనంతరం బ్రదర్స్ కు, సిస్టర్స్ కు క్యాడ్ బరిస్ బోర్న్ విటా, మిక్స్ డ్ ఫ్రూట్ జ్యూస్ ప్యాకెట్లు, వాటర్ బాటిళ్లు, మ్యాగి మసాల ప్యాకెట్లు శఫ్ఫార్డ్ స్వచ్ఛంధ సంస్థ అధినేత రొయ్యూరి సురేష్ గారి సహకారంతో డాక్టర్ జానకిరామ్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ జానకిరామ్ మాట్లాడుతూ పిలదెల్ఫియా ప్రార్థనా మందిరం లో దాదాపు 200 మంది క్రైస్తవ సోదర, సోదరీమణులు 40 రోజుల ఉపవాస దీక్ష చేస్తూ ఏసు నామస్మరణతో అత్యంత పరమ పవిత్రమైన కఠోర దీక్షతో ఉపవాస దీక్ష చేస్తున్న అక్కలకు, చెల్లెండ్లకు, అన్నలకు, తమ్ముళ్లకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఏసు ప్రభువు పేరుతో ఉండే ఉపవాస దీక్ష తో దేవుడు అనుగ్రహం లభించడంతో పాటు దీర్ఘకాలిక వ్యాధులు కూడా నయమై దేవుని బిడ్డలుగా సేవ చేయడానికి మరింత శక్తి వస్తుందన్నారు. అనంతరం బిన్నీ ఫాస్టర్ మాట్లాడుతూ సీనియర్ జర్నలిస్ట్ జానకిరామ్ అన్నగారికి డాక్టరేట్ పట్టా రావడం మా అందరికీ ఆనందంగా, సంతోషంగా ఉందని అన్నారు. జానకిరామ్ అన్న కుటుంబం ఆ ఏసు ప్రభువు దీవెనలతో ఆయుర్ ఆరోగ్యాలతో, అష్ట ఐశ్వర్యాలతో ఇంకా ఇంకా పేరు ప్రఖ్యాతులు సంపాదించుకొవాలని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఫాస్టర్ బెన్నీ, శ్రీలత లతో పాటు బ్రదర్ కుమార్, ప్రభాకర్, లక్ష్మణ్, ప్రవీణ్, ఏసుదాస్, విజయ్ కుమార్, సుబ్బారావు, నరేష్, హొసన్నా, ప్రదీప్, అనంతరావు, సాయి, శేఖర్, వినయ్, రమేష్, దేవిడ్, మహేష్, శ్రీశైలం, సిస్టర్స్ సుశీలమ్మ, ఇందిరమ్మ, పుణ్యవతి, మహేశ్వరి, లక్ష్మి, సమాధానం, మరియమ్మ, సుసన్న, రజిత, లక్ష్మి, కృప జ్యోతి, విజయ, శోభ, ఎలమంద తదితరులు పాల్గొన్నారు.

## దీపావళి పండుగ సందర్భంగా స్మశానవాటికలో పారిశుద్ధ్యం, విద్యుత్తు సౌకర్యం ఏర్పాటు చేయండి

**మున్సిపల్, గ్రామపంచాయతి శాఖల అధికారులను ఆదేశించిన ఎమ్మెల్యే కూనంనేని.**



భద్రాద్రి కొత్తగూడెం ఆర్ సి(గౌతమ్ న్యూస్): కొత్తగూడెం : దీపావళి పండుగ పర్వదినంగా కొత్తగూడెం, పాల్వంచ పట్టణాలు, గ్రామాలను విద్యుత్ సౌకర్యంతోపాటు పారిశుద్ధ్య నిర్వహణ విస్తృతంగా చేపట్టణాలని, స్మశానవాటికలో పారిశుద్ధ్యం, కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు ప్రభుత్వ శాఖల అధికారులను ఆదేశించారు. ఈ మేరకు ఆదివారం మున్సిపల్, గ్రామపంచాయతి, అగ్నిమాపక శాఖా అధికారులకు ఫోన్ ద్వారా తగు సూచనలు చేశారు. ప్రతి బస్తీలో, గ్రామంలో మరమ్మతులకు గురైన విద్యుత్ దీపాలను గుర్తించి తక్షణమే పునరుద్ధరణ చేపట్టణాలని, కొత్తగూడెం, మున్సిపల్ ప్రధాన రహదారిలో విద్యుత్ దీపాలు, సెంటర్ లైటింగ్ విధానాన్ని సరిచేయాలని, ప్రధాన రహదారిలో గ్రామాల్లో విద్యుత్ దీపాలను సరిచేయాలని, గామాల్లో, విధుల్లో విద్యుత్తుతోపాటు, పారిశుధ్యం చేపట్టాలని సూచించారు. అదేవిధంగా మృతుల కుటుంబాలు పెద్దల పండుగ నిర్వహించుకునేందుకు వందలాదిగా స్మశానవాటికలు వెళతారని, స్మశానవాటికలు శుభ్రం చేసి విద్యుత్ సౌకర్యం ఏర్పాటుచేయాలని సూచించారు. అగ్నిమాపక అధికారులు ప్రమాదాల నివారణకు అప్రమొత్తంగా ఉండాలన్నారు. ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలిగిన ఉపేక్షించేదిలేదని హెచ్చరించారు.

## సింగరేణి సంస్థ లో ఫిట్టర్ (ట్రైనీ) - కేటగిరి-1 పోస్ట్ ల భర్తీ కొరకు అంతర్గత అభ్యర్థులకు వ్రాత పరీక్ష

**జిఎం పర్సనల్ వెల్ఫేర్ అండ్ ఆర్ సి పి.సామ్యూల్ సుధాకర్ పర్యవేక్షించారు.**



భద్రాద్రి కొత్తగూడెం ఆర్ సి (గౌతమ్ న్యూస్): కొత్తగూడెం : సింగరేణి కాలరీస్ కంపెనీలో ఖాళీగా ఉన్న ఫిట్టర్ (ట్రైనీ) - కేటగిరి-1 పోస్టులను అంతర్గత అభ్యర్థులతో భర్తీ చేయుటకు ఈ రోజు తేదీ : 27.10.2024, ఆదివారము రోజున సింగరేణి మహిళా డిగ్రీ మరియు పీజి కళాశాలలో వ్రాత పరీక్ష నిర్వహించటం జరిగింది. '123' ఖాళీలకు గాను అర్హులయిన '62' మంది అభ్యర్థులకు హాల్ టికెట్లు జారీ చేయగా, '46' మంది అభ్యర్థులు హాజరయ్యారు. ఈ వ్రాత పరీక్ష సెక్యూరిటీ, విజిలెన్స్ సిబ్బంది పర్యవేక్షణలో, సిసి కెమెరాల నిఘా మధ్య నిర్వహించటం జరిగింది. సింగరేణి మహిళా డిగ్రీ మరియు పీజి కళాశాలలో జరిగిన ఈ పరీక్షను జిఎం(పర్సనల్) వెల్ఫేర్-ఆర్‌సి పి.సామ్యూల్ సుధాకర్ మరియు జిఎం (ఈ అండ్ ఎం) విజిలెన్స్ కే.ప్రసాద రావు గార్లు పర్యవేక్షించి, పరీక్ష పూర్తిగా మెరిట్ పై ఆధారపడి ఉంటుందని, దళారులకు ఎలాంటి ప్రమేయం ఉండదని, వారిని నమ్మి ఎవరూ మోసపోవద్దని సూచించారు. ఈ పరీక్ష ఫలితాలు ఆదివారం రాత్రి నుంచే సింగరేణి వెబ్ సైట్ మరియు సింగరేణి ప్రధాన కార్యాలయ ముఖద్వారం వద్ద నోటీస్ బోర్డుద్వారా తెలియజేయటం జరుగుతుంది అని తెలియజేశారు. ఈ పరీక్ష నిర్వహణ పరిశీలనలో జిఎం(పర్సనల్) వెల్ఫేర్-ఆర్‌సి పి.సామ్యూల్ సుధాకర్, జిఎం విజిలెన్స్ (ఈ అండ్ ఎం) కే.ప్రసాద రావు, డిజిఎం(పర్సనల్) పి.వేణు గోపాల రావు, పర్సనల్ మేనేజర్ కే..ప్రకాశ రావు , విజిలెన్స్ ఆఫీసర్లు షకీర్ మొహినుద్దీన్, పి.వి.ఎస్ శాస్త్రి, డివై.పిఎం లు డి.నాగేశ్వర రావు, కే.సంతోష్ కుమార్, మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ శ్రీమతి డాక్టర్ చింతా శారద మరియు ఇతర అధికారులు, సెక్యూరిటీ సిబ్బంది, ఉద్యోగులు పాల్గొన్నారు.

## భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్సీ వర్గీకరణ విజయోత్సవసభ కరపత్రం ఆవిష్కరించిన

**సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్.కె. సాబీర్ పాషా.**



భద్రాద్రి కొత్తగూడెం ఆర్ సి(గౌతమ్ న్యూస్): కొత్తగూడెం : ఎస్సీ వర్గీకరణ విజయోత్సవ సభ నవంబర్ 6 వ తేదీన కొత్తగూడెం లోని గణేష్ టెంపుల్ ఏరియా ఉర్దూగర్ ఫంక్షన్ హాల్ లో ఉమ్మడి ఖమ్మం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జరుగును. ఈ సభకు ముఖ్య అతిథులుగా టిఎంఆర్పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు ఇటుక రాజు మాదిగ హాజరవుతారు ఉమ్మడి ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో ఉన్న మాదిగలు ఐక్యంగా ఈ యొక్క సభను విజయవంతం చేయాలి. ఈ కార్యక్రమంలో టిఎంఆర్పిఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గుండా రమేష్ మాదిగ , పాల్వంచ పట్టణ అధ్యక్షులు పోతురాజు గణేష్ మాదిగ, పాల్వంచ మండల అధ్యక్షులు పగిడిపల్లి కోటేశ్వరరావు మాదిగ, మండల నాయకులు సుందరం ,రమేష్ కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## అఖిల భారత అయ్యప్ప సేవలు అన్ని ప్రాంతాలకు విస్తరించాలి

**అయ్యప్ప మాల అందరికీ సన్మార్గాన్ని బోధిస్థుంది.**

**రాష్ట్ర అధ్యక్షుడు పుల్లంరాజు.**



బయ్యారం(గౌతమ్ న్యూస్): అఖిల భారతీయ అయ్యప్ప ధర్మ ప్రచార సభ తెలంగాణ రాష్ట్ర కార్యవర్గము,జిల్లా కార్యవర్గముల సామూహిక సమావేశం మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండల కేంద్రంలోని శ్రీ కోదండ రామచంద్రస్వామి ఫంక్షన్ హాల్ నందు రాష్ట్ర అధ్యక్షులు టి వి పుల్లంరాజు అధ్యక్షతన ఆదివారం నిర్వహించారు. ఈ సమావేశానికి రాష్ట్రంలోని అన్ని జిల్లాల కార్యవర్గ సభ్యులు హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు మాట్లాడుతూ అయ్యప్ప స్వామి మాల ధరించి 41 రోజులు నియమ నిష్ఠలతో పూజలు చేసి శబరిమల యాత్రకు బయలుదేరిన స్వాములు భక్తులకు అఖిల భారతీయ అయ్యప్ప ధర్మ ప్రచార సభ జాతీయ కమిటీ ఆధ్వర్యంలో ఎరిమేల నుండి పంబ వెళ్లే మార్గమధ్యంలో శివంకు దగ్గరలో నారాయణ తోడు ప్రాంతంలో సంస్థ ఆధ్వర్యంలో అన్నదాన మందిరం నిర్మిస్తున్నట్లు తెలిపారు. ఈ అన్నదాన మండపం వద్ద 18 అడుగుల ఎత్తు గల అయ్యప్ప స్వామి విగ్రహాన్ని ప్రతిష్టించునున్నట్లు తెలిపారు. అన్నదాన మండపం వద్ద శబరిమలలో దేవాలయం తెరిచి ఉన్న సమయంలో ప్రతిరోజు భక్తులకు అన్న ప్రసాద వితరణ చేయనున్నట్లు తెలిపారు. ఇక్కడ ప్రతిష్ఠించిన అయ్యప్ప స్వామి విగ్రహానికి శబరిమలలో సేవలు అందించిన మాజీ మెయిల్, శాంతులు పూజలు నిర్వహించనున్నట్లు తెలిపారు. రాష్ట్ర కార్యదర్శి కర్నా సిద్దు మాట్లాడుతూ నారాయణ తోడు సంఘటన ప్రాంతాలలో సంస్థ నిర్వహించే అన్నదాన కార్యక్రమాల్లో సేవ చేయుటకు అన్ని జిల్లాల వాలంటరీ కమాండెంట్స్ సభ్యులను ప్రోత్సహించి వాలంటరీ సర్వీస్ చేయుటకు పంపించాల్సిందిగా కోరారు. మూడ శ్రీనివాస్ గుప్తా మాట్లాడుతూ సంస్థ నిర్వహించే అన్నదాన కార్యక్రమాలకు సభ్యులు చేయూతనిచ్చి వస్తురూపిన గాని ఆర్థికంగా సహాయ సహకారాలు అందించాలని కోరారు. ఈ సమావేశంలో పెద్దినేని వెంకటేశ్వరరావును మహబూబాద్ జిల్లా గౌరవ అధ్యక్షుడిగా నియమించారు. ఈ సమావేశానికి రాష్ట్ర సహాయ కార్యదర్శి దుశెట్టి భాస్కర్, ఉపాధ్యక్షులు ఢిల్లీ ఏడుకొండలు, నల్ల గురవయ్య రాష్ట్ర పి ఆర్ ఓ సాగర్ గౌడ్, వాలంటరీ కమాండెంట్ తల్లాకుల కృష్ణ కార్యవర్గ సభ్యులు బలుసు రాము చౌదరి, సోమా పురుషోత్తం, బెతోజు భాస్కరాచారి, జిల్లా అధ్యక్షులు గుండగాని ఉప్పలయ్య, కార్యదర్శి బండికట్ల శ్రీనివాసచారి, కోశాధికారి బెల్లంకొండ శ్రీనివాస్ వివిధ జిల్లాల అధ్యక్ష కార్యదర్శులు కార్యవర్గ సభ్యులు హాజరయ్యారు.

## ఏఐటీయూసీ 105 వ ఆవిర్భావ వేడుకలు జయప్రదం చెయ్యండి

**సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్కె సాబీర్ పాషా, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి నారాటి ప్రసాద్.**



భద్రాద్రి కొత్తగూడెం ఆర్ సి(గౌతమ్ న్యూస్): కొత్తగూడెం : ఏఐటీయూసీ 105 వ ఆవిర్భావ వేడుకలు జిల్లా మొత్తం ఘనంగా జరపాలని ఏఐటీయూసీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గౌరవ అధ్యక్షులు సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె.సాబీర్ పాషా విజ్ఞప్తి చేశారు. కొత్తగూడెం శేషగిరిభవన్ లో ఏఐటీయూసీ జిల్లా కౌన్సిల్ సమావేశం జిల్లా అధ్యక్షులు కంచర్ల జమలయ్య అధ్యకతన జరిగింది ఈ సమావేశం లో పాల్గొన్న సాబీర్ పాషా మాట్లాడుతూ స్వాతంత్ర ఉద్యమం లో ఏఐటీయూసీ కీలక పాత్ర పోషించిన చరిత్ర ఘనమైనది అని ఏఐటీయూసీ లో లాల లజపతి రాయ్, నెహ్రూ, వివి గిరి, సుభాష్ చంద్ర బోస్, సరోజని దేవి, భగత్ సింగ్, డాంగే, ఇంద్ర జిత్ గుప్తా. బర్ధన్, గురుదస్ దాస్ గుప్తా. లాంటి గొప్ప వారు ఏఐటీయూసీ లో నాయకత్వం వహించారు అని అన్నారు. ఈ సమావేశం లో పాల్గొన్న ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి నరాటి ప్రసాద్ మాట్లాడుతూ ఏఐటీయూసీ 1920 అక్టోబర్ 31 న ఏర్పాటు జరిగిన తర్వాత కార్మికులు కు అనేక సంక్షేమ చట్టాలు,హక్కులు, సాధించిన ఏఐటీయూసీ 104 ఏళ్ళు పూర్తి చేసుకొని 105 ఏళ్ల ఆవిర్భావ వేడుకలు కు సిద్ధం అవుతుంది అని జిల్లా మొత్తం అన్ని కార్మిక అడ్డలు వద్ద జెండా ఆవిష్కరణ లు చెయ్యాలి అని కార్యకర్తలు కు విజ్ఞప్తి చేశారు. మోడీ ప్రభుత్వం కార్మికులు పోరాడి సాధించిన 29 చట్టాలు ని 4 కోడ్ లుగా మార్చి హక్కులు లేకుండా యాజమాన్యం లకు తొత్తు లుగా చట్టాలు మార్పులు చేశారు అని ఆరోపించారు. ఈ సమావేశం లో ఏఐటీయూసీ జిల్లా నాయకులు కడారి వెంకటేశ్వర్లు, ఆర్.లక్ష్మి నారాయణ,సలిగంటి శ్రీనివాస్,వట్టికొండ మల్లికార్జుజన రావు, యూసుఫ్, గోనే మణి, విజయలక్ష్మి, వి.మల్లికార్జున్, తదితరులు పాల్గొన్నారు.

## సులానగర్ చేరుకున్న మాలల మహా పాదయాత్ర

**పాదయాత్ర 3 వరోజు**



టేకులపల్లి (గౌతమ్ న్యూస్): ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా దళితుల ఐక్యత కోసం మాలల మహాపాదయాత్ర రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్, జిల్లా అధ్యక్షులు పూల రవీందర్ ఆధ్వర్యంలో పాదయాత్ర ఆదివారం టేకులపల్లి మండలం సులానగర్ గ్రామానికి చేరుకుంది. సులానగరంలో ఉన్న మాలలు ఘన స్వాగతం పలుకుతూ పూలదండలతో సత్కరించారు,అనంతరం సులానగర్ సెంటర్లో ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేచి నివాళులర్పించారు, ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్ .మాట్లాడుతూ.. ఎస్సీ వర్గీకరణ విధానంలో కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వలు చేపడుతున్న విధానాలు మార్చుకోవాలని, దళితులకు రాజ్యాధికారం లేకుండా చేస్తున్నారని అన్నారు. మందకృష్ణ మాదిగ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు ఒక పావుగా మారి , అన్నదమ్ముల ఉన్న మాల మాదిగలను విచ్చిన్నం చేసే కుట్రలో భాగంగానే ఈ వర్గీకరణ జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉండేటి బసవయ్య, కర్లపూడి సుందర్ పాల్, రాసమళ్ళ నరసయ్య, కుమ్మరి కిరణ్, కాల నరసయ్య, కొట్టే సురేష్, చరణ్, దేవరాజ్, యాకోబ్ , మాలప్రోలు రవి, తదితరులు పాల్గొన్నారు.



## గొర్రెలపై పిచ్చి కుక్కల దాడి ...

**40 వేలు పైగా నష్టం వాటిల్లిందని ప్రభుత్వం ఆదుకోవాలని బాధితుడు విజ్ఞప్తి...**



మరిపెడ (గౌతమ్ న్యూస్): గొర్రెల మందపై ఆదివారం సాయంత్రం 4 గంటలకు కుక్కలు దాడి చేయడంతో 7 గొర్రె పిల్లలు మృతి చెందిన ఈఘటన మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం వెంకంపాహాడ్ గ్రామంలో జరిగింది. భాదితుడు తెలిపిన వివరాల ప్రకారం వెంకంపాహాడ్ గ్రామానికి చెందిన బుర్ర రవి జీవానోపాధి కోసం గొర్రెలు కాస్తూ జీవనం సాగిస్తున్నాడు. రోజు మాదిరిగా గొర్రె పిల్లలను పాకలో ఉంచి గొర్లని మేపడానికి వెళ్ళాడు. తిరిగి వచ్చేలోపు గొర్రెల పాకలో ఉన్న 7 గొర్రె పిల్లల మందపైన 7 కుక్కలు దాడిచేసాయి. దీంతో 7 గొర్రెలు అక్కడికక్కడే మృతి చెందాయని , బాధిత రైతు బుర్ర రవి వాపోయాడు. గొర్రెలతో రోజువారీ జీవనం కొనసాగిస్తున్నాం సుమారు 40 వేలు పైగా నష్టం వాటిల్లిందని ప్రభుత్వం ఆదుకోవాలని బాధితుడు విజ్ఞప్తి చేశాడు.

## కాంగ్రెస్ ప్రభుత్వంపై " రామ" బాణం!!

**దీపావళి లోపు బాంబు పేలుతుందన్న కాంగ్రెస్!!**

**రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాలకు టిఆర్ఎస్ దూకుడు!!**

**హామీల అమలు కై పోరుబాట!!**

**ఈనెల 29 వ వనపర్తిలో భారీ సభ!!**



నాగర్ కర్నూల్ వనపర్తి బ్యూరో(గౌతమ్ న్యూస్): తెలంగాణ రాష్ట్రంలో రాజకీయం ఒక్కసారిగా వేడెక్కింది, ఇంతకాలం అధికార కాంగ్రెస్ పార్టీ సమయం ఇచ్చిన అతిపెద్ద ప్రతిపక్ష పార్టీకి అవతరించిన టిఆర్ఎస్ పార్టీ నాయకులు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రి కేటీ రామారావు కాంగ్రెస్ ప్రభుత్వం పై "రామ "బాణం వదలడానికి సిద్ధమయ్యారు, దీనికి కౌంటర్ గా దీపావళి లోపు తెలంగాణలో బాంబు పేలుతుందని కాంగ్రెస్ పార్టీ రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రకటన చేశారు, టిఆర్ఎస్ కాంగ్రెస్ మధ్య మాటల యుద్ధం జరుగుతున్న నేపథ్యంలో టిఆర్ఎస్ పార్టీ ఈనెల 29న వనపర్తి లో భారీ ఎత్తున ప్రజా వ్యతిరేక విధానాలు రైతు వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న అధికార కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు రైతు భరోసా ,రైతు రుణమాఫీ, ఆరు గ్యారంటీ పథకాలతో పాటు అనేక హామీలను విస్మరించిన నేపథ్యంలో ప్రతిపక్ష పార్టీ పోరు బాటకు ప్రజాక్షేత్రంలోకి బయలుదేరింది, రాష్ట్రంలో ఇప్పటికే టిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ రామారావు పెద్ద ఎత్తున సదస్సుల పేరుతో కార్యక్రమాలు నిర్వహించి ప్రభుత్వం చేసిన మోసాలను ప్రజలకు వివరిస్తున్నారు, 2023 డిసెంబర్ లో జరిగిన ఎన్నికల్లో ఇచ్చిన హామీలు వెంటనే



అమలు చేస్తామని వంద రోజులలో అన్ని హామీలను అమలు చేసి తమ చిత్తశుద్ధిని చూపిస్తామని చెప్పిన ముఖ్యమంత్రి రేవంత్ అధికారంలోకి వచ్చి సంవత్సర కాలం పూర్తయినా కూడా ఇచ్చిన హామీలు గాలికి వదిలి గాలి మోటార్లలో తిరుగుతున్నాడని టిఆర్ఎస్ పార్టీ పదేపదే ఆరోపిస్తుంది, కాంగ్రెస్ అగ్ర నాయకురాలు సోనియాగాంధీ జన్మదినం 2023 డిసెంబర్ 9 పూర్తయి మళ్ళీ 2024 డిసెంబర్ 9 జన్మదిన వేడుకలు వస్తున్న కూడా ఇచ్చిన హామీలకు అడ్రస్ లేకుండా పోతుందని టిఆర్ఎస్ పార్టీ నాయకులు ఇప్పటికే పదేపదే ఆరోపించారు, రైతు ప్రభుత్వంగా చెప్పుకుంటూ 2014 సంవత్సరంలో టిఆర్ఎస్ పార్టీ రైతు బంధు పథకం పేరుతో అధికారంలోకి వచ్చింది, ఆనాటి నుంచి 2023 ఎన్నికల వరకు దాదాపు రెండు పర్యాయాలు ఈ రాష్ట్రాన్ని పరిపాలించిన టిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజా విశ్వాసాన్ని రైతులకు విశ్వాసాన్ని విస్మరించకుండా ఇచ్చిన హామీలను అమలు చేస్తూ రైతు ప్రభుత్వంగా వ్యవసాయం దండగ కాదు పండుగ అనే విధంగా తమ ప్రభుత్వం అనేక రైతు సంక్షేమ పథకాలను అమలు చేసిందని టిఆర్ఎస్ పార్టీ మాత్రమే రైతు ప్రభుత్వం గా గుర్తింపు పొందిన నేపథ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం తిరిగి అధికారంలోకి రావడానికి అదే పాట పాడుతూ రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని కాంగ్రెస్ ప్రభుత్వం రైతు ప్రభుత్వం గా పేర్కొంటూ రైతు బంధు పథకాన్ని రైతు భరోసా పథకం గా పేరు మార్చి ఎకరాకు 5000 కాదు 7500 పెట్టుబడి సహాయం కింద ఇస్తామని ఏకకాలంలో 2 లక్షల రూపాయల పంట రుణమాఫీని 100 రోజుల్లో పూర్తి చేస్తామని చెప్పిన ప్రభుత్వం ఈ రెండు పథకాలను విస్మరించి ఇచ్చిన మాట నిలుపుకోలేదని రాష్ట్రంలో ఇప్పటికే రైతులు ఆరోపిస్తున్నారు, రైతు భరోసా పథకం అమలు చేయడానికి క్యాబినెట్ సబ్ కమిటీ ఏర్పాటు చేసిన ప్రభుత్వం ఇప్పటివరకు రైతు భరోసా పథకానికి సంబంధించి ఎలాంటి విధివిధానాలను రూపొందించలేదు, రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లా కేంద్రాలలో అభిప్రాయ సేకరణ కార్యక్రమాల పేరుతో సమీక్షల పేరుతో కాలం గడిపి చివరకు దసరా పండుగ రోజు రైతు భరోసా విడుదల చేస్తామని చెప్పిన ప్రభుత్వం మాట తప్పి చేతులెత్తేసిందని రైతు భరోసా పథకం ఈ వానాకాలం ఖరీఫ్ సీజన్ సంబంధించి ఇవ్వలేకపోతున్నామని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రకటించిన వెంటనే రాష్ట్ర వ్యాప్తంగా రైతులలో ఒక్కసారిగా ప్రభుత్వం పైన వ్యతిరేకత వచ్చింది, ఇప్పుడు అప్పుడు అంటూ చివరకు రైతు భరోసా ఈ సీజన్లో ఇవ్వలేమని యాసంగి సీజన్ లో ఇస్తామని చెప్పినా కూడా యాసంగి సీజన్ లో కూడా రైతు భరోసా ఇవ్వలేక ప్రభుత్వం నానా అవస్థలు పడుతుంది, యాసంగి సీజన్ ప్రారంభం అయినా కూడా క్యాబినెట్ సబ్ కమిటీ నివేదిక ప్రకారం ఇస్తామని ఆ నివేదిక ఇంకా ఎందుకు రాలేదని రైతులు ప్రశ్నిస్తున్నారు, అంతేకాక 2 లక్షల రుణమాఫీ కూడా ప్రభుత్వం సంపూర్ణంగా చెయ్యలేదు 2 లక్షల పై పడ్డ రుణం ఎంత ఉన్న రెండు లక్షల వరకు మాఫీ చేస్తామని చెప్పి చివరికి రెండు లక్షల పై అప్పు కలిగిన రైతులు బ్యాంకులో ముందుగా డబ్బు చెల్లించాలని చెప్పడం కూడా ప్రజల్లో కాంగ్రెస్ ప్రభుత్వం పైన విశ్వాసం నమ్మకం కోల్పోయింది, ఈ రెండు పథకాల తో పాటు ఆరు గ్యారెంటీ పథకాలలో మహిళలకు ప్రతినెల 2,500 రూపాయలు ఇస్తామని మహాలక్ష్మి పథకం మాయమైపోయింది, 500 రూపాయలకు గ్యాస్ సిలిండర్ కూడా అందడం లేదని గృహ జ్యోతి పథకం కింద ఉచిత కరెంటు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కింద ఐదు లక్షల రూపాయలు ఒక ఇంటికి ఎప్పుడు ప్రభుత్వం చెల్లిస్తుందని ప్రజలు ప్రశ్నిస్తున్నారు, అంతేకాక బాలికలకు స్కూటీలు కళ్యాణ లక్ష్మి కింద లక్ష రూపాయలతో పాటు తులం బంగారం పథకం ఏమైందని ఇటీవల గత సంవత్సరం నుంచి వివాహం చేసుకున్న నవ దంపతులు ప్రశ్నిస్తున్నారు, విద్యార్థులకు కళాశాలలో స్కాలర్షిప్ లతోపాటు ఫీజు రియంబర్మెంట్స్ చెల్లించక కళాశాల మూతపడుతున్నాయని విద్యార్థులు చదువు రోడ్లపై పడిపోయింది, వీటితోపాటు ప్రజలకు కనీసం మౌలిక సదుపాయాలైన వసతులు కూడా ప్రభుత్వం కల్పించలేక పోతుంది, ప్రభుత్వం అధికారంలోకి వచ్చి మరొక నెల రోజుల్లో సంవత్సరం పూర్తి చేసుకుంటుంది, అయినా ఇచ్చిన పథకాలలో ఉచిత బస్సు ప్రయాణం తప్ప మిగతా పథకాలు అమలు కాలేదని ప్రజలంటున్నారు, అందుకే టిఆర్ఎస్ పార్టీ ప్రతిపక్ష పార్టీగా తమ బాధ్యతలను రాష్ట్రంలో నిర్వర్తిస్తూ ప్రజాసంక్షేమం ప్రజల సమస్యలే పరమావధిగా భావించి ప్రభుత్వంపై పోరుబాటతోపాటు రామబాణాలను వదలడానికి సిద్ధమయింది, ఇదే విధంగా ప్రభుత్వం ఇచ్చిన హామీలను రకరకాల పేర్లతో కాలయాపన చేస్తూ అమలు చేయకుంటే ప్రజా వ్యతిరేకత తప్పదని కొంతమంది రాజకీయ విశ్లేషకులు అధికార పార్టీకి చెందిన నాయకులు ప్రతిపక్ష పార్టీ టిఆర్ఎస్ బిజెపి పార్టీకి చెందిన నాయకులు అంటున్నారు, డిసెంబర్ 2024 లోపు 2 లక్షల ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేస్తామని చెప్పిన మాటలు ఎక్కడ ఉన్నాయని గత ఎన్నికల ముందు రాష్ట్రంలో సోనియాగాంధీ, రాహుల్ గాంధీ పేరు చెప్పి ఇచ్చిన హామీలు గాలికి వదిలిపెట్టింది ఇచ్చిన మాటకు కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉంటుందని ఈ హామీలకు పూర్తి బాధ్యత రాహుల్ గాంధీ సోనియా గాంధీ తీసుకుంటారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతి బహిరంగ సభలో ప్రకటించారు, ఇప్పుడు ప్రజల ప్రశ్నలకు ప్రభుత్వ సమాధానం చెప్పవలసిన సమయం ఆసన్నమైంది, ఎప్పుడు ఎన్నికలు జరిగినా స్థానిక సంస్థల ఎన్నికలతో పాటు మున్సిపాలిటీ ఎన్నికలు, కో-ఆపరేటివ్ సింగల్ విండో ఎన్నికలు ఈ ప్రభుత్వానికి పెద్ద ఎదురు దెబ్బ తగిలే ప్రమాదం ఉందని పలువురు అంటున్నారు, మొత్తమ్మీద ఈ రాష్ట్రంలో టిఆర్ఎస్ పార్టీ పిలుపుమేరకు ఆ పార్టీలోని శాసనసభ్యులు మాజీ మంత్రులు మాజీ ఎమ్మెల్యేలు రాష్ట్రవ్యాప్తంగా ప్రతి జిల్లా కేంద్రంలో పెద్ద మొత్తంలో భారీ బహిరంగ సభలు ఏర్పాటుచేసి ఈ సమావేశాలకు రైతులు, మహిళలను ,నిరుద్యోగులను కార్మికులను, తరలించి తమ సత్తా చాటుకోవడానికి టిఆర్ఎస్ పార్టీ నాయకులు రంగం సిద్ధం చేసుకున్నారు, ఏమి జరుగుతుందో రాబోయే స్థానిక ఎన్నికలలో ప్రజా తీర్పు కోసం వేచి చూడాలి,



ప్రభుత్వం ఇప్పటికైనా కళ్లు తెరిచి ఇచ్చిన హామీలను అమలు చేయాలని రైతు భరోసా పథకం తో పాటు రుణమాఫీ సంపూర్ణంగా చేయాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు, ఇచ్చిన మాట ప్రకారం రెండు లక్షల ప్రభుత్వ ఉద్యోగాలను డిసెంబర్ లోగా భర్తీ చేయాలని నిరుద్యోగులు ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నారు, మహిళలు 2500 రూపాయలు తో పాటు ఆసరా పెన్షన్లు 4000 వికలాంగుల పెన్షన్లు 6000 ఎక్కడ ఉన్నాయని ప్రశ్నిస్తున్నారు, ఈ విధంగా ప్రతి హామీని కూడా ప్రభుత్వం అమలు చేయాలంటే మరో మూడు సంవత్సరాల కాలం అయినా కూడా సాధ్యం కాని పరిస్థితి నెలకొన్నది అందుకే ప్రభుత్వాలు ఇప్పటికైనా పార్టీలకతీతంగా ప్రతి ఒక్క రాజకీయ పార్టీల నాయకులు ప్రజలను మోసం చేసే హామీలను ఇవ్వకుండా ఎన్నికలలో ఉన్నది ఉన్నట్లు ప్రజలకు చెప్పి ఇచ్చిన హామీలను తూచా తప్పకుండా అమలు చేయాలని అప్పుడే ప్రజా విశ్వాసం ప్రజా నమ్మకం పొందుతారని లేకపోతే ఎన్నికల్లో ఓటుతో బుద్ధి చెప్పే సమయం వస్తుందని పలువురు అంటున్నారు,

## సర్వజన సంక్షేమానికై హనుమాన్ చాలీసా పారాయణం

### రాష్ట్ర మార్కెఫెడ్ డైరెక్టర్, డిసిఎంఎస్ చైర్మన్ కొత్వాల.



భద్రాద్రి కొత్తగూడెం ఆర్ సి(గౌతమ్ న్యూస్): కొత్తగూడెం : కొత్తగూడెంలో 33వ సంవత్సరము హనుమాన్ చాలీసా నిత్య పారాయణం సర్వజన సంక్షేమానికై తలపెట్టిన హనుమాన్ చాలీసా పారాయణంతో మానవాళికంతటికి శుభం జరుగుతుందని రాష్ట్ర మార్కెఫెడ్ డైరెక్టర్, డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. కొత్తగూడెం చుంచుపల్లి మండలం విద్యానగర్ లోని మాస్టర్ ఈ కే విద్యాలయంలో హనుమత్ సేవ సమితి, మాస్టర్ ఈకే ఆధ్యాత్మిక విద్యా సంస్థల సోదరబృందం ఆధ్వర్యంలో ఆదివారం 108 సార్లు హనుమాన్ చాలీసా పారాయణం, శ్రీ ఆదిత్యహృదయం, శ్రీ విష్ణు, శ్రీ లలిత శాస్త్రనామ స్తోత్రాలతో కార్యక్రమం నిర్వహించారు. హనుమాన్ చాలీసా పారాయణం కార్యక్రమంలో కొత్వాల పాల్గొని, పూజలు చేసారు. ఈ కార్యక్రమాల్లో వక్కలంకకు చెందిన హనుమత్ ఉపాసకులు శ్రీ వాసుదేవానంద భారతీస్వామి, బిఎస్ఎన్ఎల్ మేనేజర్ పీవీ రామచందర్ రావు, మాజీ జెడ్పిటిసి యర్రంశెట్టి ముత్తయ్య, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కోండం వెంకన్న, కాంగ్రెస్ నాయకులు చింత నాగరాజు, మాలోత్ కోటి నాయక్, వందలాది మంది భక్తులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## రామవరం ఖబర్స్థాన్ మరియు ఈద్గా అధ్యక్షులుగా ఎస్ కె.ఫహీమ్ దాదా ఎన్నిక



భద్రాద్రి కొత్తగూడెం ఆర్ సి(గౌతమ్ న్యూస్): కొత్తగూడెం : రామవరం లోని 5 మసీదులు జామా మజీద్, మదీనా మజీద్, జంజం మజీద్, కలిసి ఖబర్స్థాన్ మరియు ఈద్గా 25మందితో కమిటీని ఎంచుకోవడం జరిగింది ఈ యొక్క కమిటీ అధ్యక్షులుగా ఎస్ కె. ఫహీమ్ దాదా ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది అనంతరం ఫహీమ్ మాట్లాడుతూ భవిష్యత్తులో ఖబర్స్థాన్ మరియు ఈద్గాను మరింత అభివృద్ధి చేసే విధంగా ఈ కమిటీ పని చేస్తుందని, సాయంత్రం వేళల్లో మృతదేహాన్ని కబరిస్తాన్ తీసుకెళ్లినప్పుడు ఒక్క లైటు లేక రామవరం ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఎమ్మెల్యే తో మరియు అధికారులతో మాట్లాడి ఇటువంటి సమస్యలు ఎన్ని ఉన్నా పరిష్కరిస్తామని ఖబర్స్థాన్ మరియు ఈద్గా రోడ్లు స్ట్రీట్ లైట్లు, పోల్స్, ఇంకా సమస్యలు ఏదైతే ఉన్నాయో కమిటీ సభ్యులతో కలిసి సమస్యలు పరిష్కరిస్తామని ఆయన అన్నారు, ఈ యొక్క కమిటీ జనరల్ సెక్రెటరీగా రసూల్ పాషా, వర్కింగ్ ప్రెసిడెంట్ శమియుద్దీన్, ఆర్గనైజింగ్ సెక్రటరీ ఉస్మాన్, ట్రెజరర్ జావిద్, మరో 20 మందితో ఈ కమిటీ ఎన్నుకోబడింది ఈ కార్యక్రమంలో,ఖాసీం కురేసి, అజ్మత్ పాషా,ఉస్మాన్ ,జాకీర్, సత్తార్,అంకుష్,మక్బూల్ బాషా,ఖయ్యూమ్, హనీఫ్,జలీల్, అజీజ్, జానీ, పాషా,మైను, రసూల్, షౌకత్, గౌస్, మౌలానా, మసూద్, మునవర్, కమార్, అక్బర్, సలీం, అస్లాం, తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎంపీపీ సోదరుడి మృతి



నల్లబెల్లి (గౌతమ్ న్యూస్): నల్లబెల్లి మండలం మాజీ ఎంపీపీ కక్కెర్ల శ్రీనివాస్ గౌడ్ సోదరుడు కక్కెర్ల గణపతి గౌడ్ అనారోగ్యం కారణంగా చికిత్స పొందుతూ మరణించడం జరిగింది వారి భౌతికాయానికి పూలమాలవేసి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను ఓదార్చిన మాజీ జడ్పీ ఫ్లోర్ లీడర్ పెద్ది స్వప్న సుదర్శన్ రెడ్డి విషయం తెలిసిన మోకు దెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఆయన స్వగృహంలో ఆదివారం గణపతి గౌడ్ పార్థివ దేహం పై పూలమాలవేసి నివాళులు అర్పించడం జరిగింది అనంతరం గణపతి గౌడ్ కుటుంబ సభ్యులను పరామర్శించడం జరిగింది ఈ కార్యక్రమంలో మండల మాజీ పార్టీ అధ్యక్షులు బుడుగుల ప్రవీణ్ గౌడ్ , క్లస్టర్ ఇంచార్జ్ గందే శ్రీనివాస్ గుప్తా, పాలెపు రాజేశ్వరరావు, మాజీ సర్పంచ్ ఊటుకూరి అశోక్ గౌడ్, గౌడ సంఘం అధ్యక్షులు బూర కృష్ణ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## పెట్టుబడి అధికం దిగుబడి స్వల్పం



నల్లబెల్లి (గౌతమ్ న్యూస్): గత కొద్ది రోజుల క్రితం భారీ వర్షాలు కురవడంతో జిల్లా వ్యాప్తంగా పత్తి పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయి జిల్లాలో వేల ఎకరాల్లో రైతులు పత్తిని సాగు చేశారు వర్షాలకు పత్తి జాలుపట్టి పూత ఖాతా రాలిపోయింది తెగుళ్ల బారిన పడటంతో సుమారు 50% పంట దిగుబడి తగ్గిందని రైతులు వాపోతున్నారు ప్రారంభంలో వర్షాలు కురవడంతో మొక్కదశలో ఎండిపోయింది తర్వాత కాస్త వర్షాలు తగ్గడంతో రైతులు ఊపిరి పీల్చుకున్నారు ఇప్పుడు భారీ వర్షాలు కురవడంతో పూత ఖాతా దశలో ఉన్న పత్తిని కాపాడుకునేందుకు రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారు దీనికి తోడుగా పంటలో కలుపును వేరువేసేందుకు మందులు పిచికారితోపాటు కూలీల ఖర్చులు అధికంగా పెరిగాయి పెట్టిన పెట్టుబడి కూడా చేతికి రాని పరిస్థితి ఉందని రైతులు దిగులు చెందుతున్నారు. మూడు కాతల వరకు పంట దిగుబడి రావాల్సి ఉండగా కేవలం ఒకే కాత కు పంట పరిమితమైంది ఎకరాకు సుమారు 15 క్వింటాళ్ల పత్తి దిగుబడి రావాల్సి ఉండగా కనీసం ఐదు క్వింటాళ్ల దిగుబడి వచ్చేలా లేదని రైతులు వాపోతున్నారు . వాతావరణం లో మార్పులు అధిక వర్షాలతో పత్తి పంటలో కాయకుళ్ళ ఆకుమచ్చ తెగుళ్లు వ్యాప్తి చెందాయి ఆకులకు ముడత రోగం సోకింది కాయ కుళ్ళిపోయి పూత రాలిపోతుంది తెగుళ్లు సోకిన మొక్క ఆకు అడుగుభాగం లేత ఎరుపు రంగులోకి మారిఫలితంగా దిగుబడి తగ్గింది వ్యవసాయ అధికారుల సూచనలు పాటిస్తూ మందు పిచికారి చేయాలి అని ఏవో ముక్కు శశికాంత్ అన్నారు.

## తపస్ మెదక్ జిల్లా మహిళా కార్యదర్శి మాసన్నగారి నవనీత



దుబ్బాక ఆర్.సి (గౌతమ్ న్యూస్): తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం(తపస్)మెదక్ జిల్లా మహిళా కార్యదర్శిగా మాసన్నగారి నవనీత ఎంపీపీ ఎస్ ధనుజా తాండ, కౌడిపల్లి మండలం ఎన్నికైనట్లు మెదక్ జిల్లా మహిళా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు స్వరూప రాణి, సుజాత తెలిపారు. ఈ సందర్భంగా నవనీత మాట్లాడుతూ జిల్లా లో తపస్ సంఘం అభివృద్ధికి కృషి చేస్తామని,సంఘము యొక్క రాష్ట్ర, జిల్లా శాఖ ఆదేశాలను పాటిస్తూ, ఉపాధ్యాయులకు,విద్యారంగానికి అవసరమైన సేవలు అందిస్తామని వారు తెలియజేశారు.

## కీశే.గణపతి గౌడ్ కు నివాళులు అర్పించిన మోకుదెబ్బ నాయకులు



నల్లబెల్లి (గౌతమ్ న్యూస్): నర్సంపేట నియోజకవర్గం నల్లబెల్లి మండలం శనిగరం గ్రామం లో కక్కెర్ల గణపతి గౌడ్ అనారోగ్యంతో ఆదివారం స్వర్గస్తులయ్యారు. విషయం తెలిసిన మోకుదెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ గౌడ్ ఆయన స్వగృహంలో ఆదివారం గణపతి గౌడ్ పార్థివా దేహంపై పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం కీ శే. గణపతి గౌడ్ కుటుంబ సభ్యులను పరామర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి లు కక్కెర్ల శ్రీనివాస్ గౌడ్,ఊడ్గుల ప్రవీణ్ గౌడ్,మాజీ వైస్ఎంపి పి గందే శ్రీనివాస్ గుప్త, మాజీ సర్పంచ్ ఊటుకూరి అశోక్ గౌడ్, పెరుమాండ్ల సదయ్య గౌడ్. ఉట్కూరి రాజేందర్ గౌడ్ గౌడ సంఘం అధ్యక్షులు బూర కృష్ణ గౌడ్, అనంతుల వెంకటేష్ గౌడ్,కక్కెర్ల గోపి గౌడ్, గడ్డమీది భాస్కర్ గౌడ్, శోభన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## మెట్ పల్లి యశోద ఆసుపత్రి డాక్టర్ ఉదయ్ కిరణ్ రెడ్డి వరద కాలువలో గల్లంతు

మెట్ పల్లి (గౌతమ్ న్యూస్): ఆదివారం రోజు ఉదయం మెట్పల్లి పట్టణంలోని శ్రీ సాయి లక్ష్మీ నివాస్ ఆసుపత్రి లో పనిచేయుచున్న



డాక్టర్ అశోక్ రెడ్డి మరియు మెట్పల్లి పట్టణంలో ఉన్న యశోద హాస్పిటల్ లో పనిచేయుచున్న డాక్టర్ ఉదయ్ కిరణ్ రెడ్డి మరియు



రాయికల్ పట్టణంలోని యశోద ఆసుపత్రిలో పనిచేయుచున్న ప్రశాంత్ కుమార్ డాక్టర్ వీరితోపాటు సాయి లక్ష్మీనివాస్ ఆసుపత్రి యజమాని అయిన ఆత్మకూరి రాజు మరియు డాక్టర్ అశోక్ రెడ్డి బంధు అయిన లింగాల లిఖిత్ రెడ్డి కలిసి రెండు కార్లలో మెట్పల్లి మండలంలోని మెట్ల చిట్టాపూర్ గ్రామానికి వెళ్లి అచ్చట ఈత కళ్ళు త్రాగి తిరిగి మెట్పల్లికి వచ్చుచుండగా మార్గమధ్యంలో ఉన్న విట్టంపేట శివారులోని వరద కెనాల్ వద్ద ఆగి అట్టి కెనాల్ లో స్నానం చేద్దామనుకొని జనాలు వద్దకు వెళ్లి ఐదుగురు నుండి డాక్టర్ ఉదయ్ కుమార్ రెడ్డి మరియు ప్రశాంత్ కుమార్ ఇద్దరు కలిసి జనాల్లోకి వెళ్లి ఈత కొట్టుచుండగా ఉదయ్ కిరణ్ రెడ్డి ఒకేసారి వరద కాలువ వరదరాగా అతడు ఊపిరి ఆడక నీళ్లలో మునిగి కొట్టుకపోగా మరియు ప్రశాంత్ కుమార్ చూసి వెంటనే పైకి వచ్చి మిగతా వారికి తెలుపగా అట్టివారాలు ద్వారా పోలీసులకు తెలియపరచగా వెంటనే మెట్పల్లి డిఎస్పీ ఉమామహేశ్వరరావు సిఐ నిరంజన్ రెడ్డి ఎస్సై చిరంజీవి తనతో సిబ్బందిని తీసుకొని హుటాహుటిన సంఘటనా స్థలానికి వెళ్లి అట్టిచోట ఉదయ్ కిరణ్ రెడ్డి కొరకు వెతకగా ఎక్కడ దొరకనందున వెంటనే ఫైర్ స్టేషన్ కి చెందిన సిబ్బందిని పిలిపించి నీళ్లలో మునిగిపోయిన ఉదయ్ కిరణ్ రెడ్డి గురించి వెతుకుచున్నామని డిఎస్పి ఉమామహేశ్వరరావు తెలిపినారు వీరందరూ మెట్టుపల్లి పట్టణానికి చెందిన వారు కాక అశోక్ రెడ్డి భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు చెందిన వాడు మరియు ప్రశాంత్ కుమార్ మహబూబ్నగర్ జిల్లా నివాసి మరియు నీళ్లలో కొట్టుకపోయిన ఉదయ్ కిరణ్ రెడ్డి హనుమకొండ జిల్లా నివాసి వీరు ముగ్గురు గత కొంతకాలంగా మెట్పల్లిలో ఇద్దరూ మరియు ఒకరు రాయికల్ పట్టణంలో ప్రైవేటు ఆసుపత్రులలో డాక్టర్ గా పనిచేయుచున్నారు అని డి.ఎస్.పి ఉమామహేశ్వరరావు తెలిపినారు ఆదివారం రోజు రాత్రి వరకు ఉదయ్ కిరణ్ రెడ్డి గురించి గాలింపు చర్యలు చేపడతామని డిఎస్పీ ఇట్టి సందర్భంగా తెలియజేసినారు

## విలువలతో కూడిన రాజకీయాలకు దిక్సూచి కామ్రేడ్ ఓంకార్

### వామపక్ష సామాజిక ఐక్యతే మనువాదులకు ప్రత్యామ్నాయం
### ఎంసిపిఐ(యు) రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి
### అమరజీవి మద్దికాయల ఓంకార్ చిత్రపటాలతో పట్టణంలో భారీ ర్యాలీ

నర్సంపేట (గౌతమ్ న్యూస్): నీతి నిజాయితీ విలువలతో కూడిన రాజకీయాలకు నిలువుటద్దం కామ్రేడ్ మద్దికాయల ఓంకార్ అని




ఆయన ఆచరణ నేటి తరానికి ఎంతో అనుసరణీయం ఆదర్శం అని ఎంసిపిఐ(యు) రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి అన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు, భారత మార్క్సిస్టు కమ్యూనిస్టు




పార్టీ (ఐక్య) వ్యవస్థాపకులు మాజీ ఎమ్మెల్యే అమరజీవి కామ్రేడ్ మద్దికాయల ఓంకార్ గారి 16వ వర్ధంతి పక్షోత్సవాల సందర్భంగా నర్సంపేట పట్టణంలో ఆయన ఆశయాలను సాధిస్తాం అని ఓంకార్ గారి చిత్రపటాలతో భారీ ప్రదర్శన నిర్వహించారు. అంగడి సెంటర్ లోని విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వర్తమాన రాజకీయాలు మార్క్సిజం అంబేద్కర్ ఆలోచన విధానం మన కర్తవ్యం అనే అంశంపై నర్సంపేట లోని ఓంకార్ భవన్ ఆవరణలో పార్టీ డివిజన్ కార్యదర్శి మహమ్మద్ రాజా సాహెబ్ అధ్యక్షతన సెమినార్ జరిగింది. దీనికి ముఖ్య అతిథిగా విచ్చేసిన గాదగోని రవి మాట్లాడుతూ ప్రజా సంక్షేమం ముసుగులో సంపదను కార్పోరేట్ శక్తులకు పెట్టుబడుదారులకు అప్పనంగా కట్టబెట్టి తమ స్వార్ధ




రాజకీయ అధికారం కోసం ప్రజల జీవితాలను తాకట్టు పెట్టిన బూర్జువా భూస్వామ్య దోపిడి మనువాద పాలకులకు ప్రత్యామ్నాయంగా కమ్యూనిస్టులు సామాజిక శక్తులు ఐక్యంగా బలమైన ప్రజా ఉద్యమాలను నెలకొల్పడమే ఏకైక ప్రత్యామ్నాయమని అందుకు అసెంబ్లీ టైగర్ గా ప్రజల మన్ననలు పొందిన అమరజీవి కామ్రేడ్ మద్దికాయల ఓంకార్ చూపిన బాటలో ముందుకు సాగాలని వర్గ సామాజిక పోరాటాలను బలోపేతం చేయాలని రాజకీయ విలువలను పెంపొందించాలని అట్టడుగు వర్గాల ప్రజల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేయాలని పిలుపునిచ్చారు. మార్క్సిజాన్ని అంబేద్కర్ ఆలోచన విధానాలను అమలు చేయటమే భారతదేశంలో కష్టజీవుల సమస్యలకు సామాజిక అణిచివేతలకు పరిష్కారం లభిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు గోనె కుమారస్వామి ఎన్ రెడ్డి హంసారెడ్డి మంద రవి జిల్లా సహాయ కార్యదర్శి నర్ర ప్రతాప్ రాష్ట్ర కమిటీ సభ్యులు గుండెబోయిన చంద్రయ్య కుసుంబ బాబురావు వంగల రాగసుధ నాగెల్లి కొంరయ్య గడ్డం నాగార్జున మాస్ సావిత్రి జిల్లా కమిటీ సభ్యులు కొత్తకొండ రాజమౌళి కేశెట్టి సదానందం సింగతి మల్లికార్జున్ కలకోట్ల యాదగిరి గటికె జమున మార్త నాగరాజు యండి మాషూక్ సిరిబొమ్మల బాస్కర్ తదితరులతో పాటు వందల మంది కార్యకర్తలు పాల్గొన్నారు.


## పెండెం కట్టయ్య ఆశయాలను కొనసాగిస్తాం

వరంగల్ /నర్సంపేట(గౌతమ్ న్యూస్): స్వాతంత్ర్య సమర యోధుడు నర్సంపేట నియోజకవర్గ సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కీర్తిశేషులు స్వర్గీయ పెండెం కట్టయ్య ఆశయాలను కొనసాగిస్తామని రాష్ట్ర పీసీసీ సభ్యులు పెండెం రామానంద్ అన్నారు. కీర్తిశేషులు స్వర్గీయ పెండెం కట్టయ్య 27వ వర్ధంతి సందర్భంగా నర్సంపేట పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు బత్తిని రాజేందర్ ఆధ్వర్యంలో నర్సంపేట బస్టాండ్ సెంటర్ వద్ద కట్టయ్య విగ్రహానికి పూలమాలలు వేసి పలువురు నాయకులు ఘనంగా నివాళులు అర్పించారు. ఈసందర్భంగా వారి మనుమడు తెలంగాణ రాష్ట్ర పీసీసీ సభ్యులు పెండెం రామానంద్ మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధుడు నర్సంపేట ప్రాంత సీనియర్ కాంగ్రెస్ నాయకులు పెండెం కట్టయ్య ఆశయాలను నా రాజకీయ గురువర్యులు పెద్దలు నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి నాయకత్వంలో ఆశయాలను నెరవేరుస్తామన్నారు. పెండెం కట్టయ్య నర్సంపేట ప్రాంతంలో కాంగ్రెస్ పార్టీ మూడు రంగుల జెండాను ఎగురవేయడమే లక్ష్యంగా ఈ ప్రాంత కమ్యూనిస్ట్ నాయకులతో ఎన్నో పోరాటాలను ఎన్నో ఉద్యమాలు చేసిన చరిత్ర గల నాయకుడని గుర్తు చేశారు. కొంత కాలం తరువాత అనారోగ్యంతో మరణించడం బాధాకరమని వారు కన్నా కళలను నేడు మన ప్రియతమ నాయకులు ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి పట్టుదలతో వారి ఎన్నో యేండ్ల పోరాటం కృషి పలితమే నేడు నర్సంపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ మూడు రంగుల జెండా ఎగురుటకు కారణమైందన్నారు.



నర్సంపేట కాంగ్రెస్ జెండా ఎగరడంతో మాతాత కట్టయ్య ఆత్మకు శాంతి చేకూరిందని ఆశిస్తున్నామన్నారు. అంతే కాకుండా వారి ఆశయా సాధనల కోసం ప్రతి ఒక్క కాంగ్రెస్ పార్టీ కార్యకర్త ఎల్లవేళలా కృషి చేస్తామని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో నర్సంపేట మార్కెట్ చైర్మన్ పాలాయి శ్రీనివాస్, డీసీసీ అధికార ప్రతినిధి తక్కళ్లపెల్లి రవీందర్ రావు, నర్సంపేట మున్సిపల్ లీడర్ ఫ్లోర్ లీడర్ సాంబయ్యగౌడ్, కౌన్సిలర్ ఎలకంటి విజయ్ కుమార్, మార్కెట్ డైరెక్టర్లు కొల్లూరి మధుకర్, అయూబ్ ఖాన్, ఓబీసి జిల్లా అధ్యక్షులు ఓర్సు తిరుపతి, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు కర్నాటి పార్వతమ్మ, మాజీ సర్పంచ్ చిలువేరు రజినిభారతి,పట్టణ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మాదాసి రవి కుమార్, మాజీ ఎంపీటీసీ కాట ప్రభాకర్, ఓబీసీ జిల్లా ఉపాధ్యక్షులు మేరుగు సాంబయ్య, మైనారిటి సెల్ జిల్లా ఉపాధ్యక్షులు మసూద్ బాయ్, మహిళా కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఇస్లావత్ పద్మబాయి, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి తుమ్మలపెల్లి సందీప్, పట్టణ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు పంబీ వంశీకృష్ణ, పట్టణ కాంగ్రెస్ అధికార ప్రతినిధి గుంటి వీరప్రకాష్, పట్టణ కాంగ్రెస్ కార్యదర్శులు మోటం రవికుమార్, చిప్ప నాగ, పట్టణ ప్రచార కార్యదర్శి జన్ను మురళి, మాజీ వార్డు సభ్యులు వడ్డే కుమారస్వామి సీనియర్ నాయకులు తొగర్ చెన్నారెడ్డి, బీరం భరత్ రెడ్డి, బూర సుమన్ గౌడ్, మండల యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బొంత రంజిత్, 1వ వార్డు అధ్యక్షులు లాక్కార్స్ రమేష్, 8వ వార్డు అధ్యక్షులు గిరగాని రమేష్, 17వ వార్డు అధ్యక్షులు అప్పాల శ్రీకాంత్, కొప్పు అశోక్, గోపు మహేందర్ రెడ్డి,గద్ద సంజీవ, గద్ద జ్యోతి, దేశి లక్ష్మి, గద్ద అఖిల్, దేశి సాయిపటేల్, రాయపురం పెద్దరాజు, తదితరులు పాల్గొన్నారు.

## పెట్రోల్ బంకులో అగ్నిప్రమాదం?



హైదరాబాద్ (గౌతమ్ న్యూస్): నాచారం లోని మల్లాపూర్ ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంకులో పెట్రోల్ పడుతుండగా గంజాయి మత్తులో వున్న ఆకతాయిలు నిప్పు పెట్టారు. ఒక్కసారిగా మంటలు చెలరేగడంతో అందరూ షాకయ్యారు. దీంతో అప్రమత్తమైన పెట్రోల్ బంక్ సిబ్బంది నిప్పును ఆర్పేశారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకుని యువకులను అదుపులోకి తీసుకున్నారు. నాచారం పోలీస్? స్టేషన్ పరిధిలో నిన్న సాయంత్రం మల్లాపూర్ ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంక్ వాహనదారులతో రద్దీగా ఉంది. బంక్ సిబ్బంది బిజీగా ఉన్నారు. ఈ సమయంలో స్కూటీపై వచ్చిన యువకులు పెట్రోలు కావాలన్నారు. దీంతో సిబ్బంది పెట్రోల్ నింపుతుండగా అందులో ఓ యువకుడు ఒక్కసారిగా జేబులో ఉన్న లైటర్? తీసి నిప్పంటించాడు. అంతే ఒక్కసారిగా మంటలు అంటుకున్నాయి. భయంతో అక్కడ ఉన్న వాహనదారు లంతా తలోదిక్కుకు పరుగులు తీశారు. అయినా అంతటితో ఆగని ఆకతాయి, నిప్పు చెలరేగుతుండగానే దానిని మరోవైపు కాలితో నెట్టుతూ పైశాచిక ఆనందం పొందా డు. తీవ్ర భయాందోళనకు గురైన సిబ్బంది వెంటనే అప్రమత్తమై ఫైర్ ఫోమ్తో మంటలు ఆర్పివేశారు. దీంతో పెట్రోల్ బంక్లో ఉన్నవారందరూ ఊపిరి పీల్చుకున్నారు. దీనిపై పోలీసులకు సమాచారం అందించగా...పోలీసులు ఆకతాయిలను అదుపు లోకి తీసుకుని విచారిస్తు న్నారు.

## కీశే.సతేమ్మ కు నివాళులు అర్పించిన మోకుదెబ్బ నాయకులు



నెక్కొండ(గౌతమ్ న్యూస్): నర్సంపేట నియోజకవర్గంలోని నెక్కొండ మండలం చంద్రుగొండ గ్రామంలో గౌడ జన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ రాష్ట్ర నాయకులు, నెక్కొండ మాజీ వైస్ ఎంపిపి. ధోనికెల సారంగపాణి గౌడ్ మాతృమూర్తి సత్తెమ్మ స్వర్గస్తులయ్యారు. విషయం తెలిసిన మోకుదెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ గౌడ్ ఆమె స్వగృహంలో ఆదివారం సత్తెమ్మ పార్థివ దేహంపై పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం కీ శే. సత్తెమ్మ కుటుంబ సభ్యులను పరామర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షులు, మోకుదెబ్బ రాష్ట్ర నాయకులు సొల్తీ సారయ్య గౌడ్, జిల్లా అధ్యక్షులు గోపగాని వెంకట్ గౌడ్,గౌరవ సలహాదారులు మాచర్ల ఐలుమల్లు గౌడ్,రాష్ట్ర కార్యదర్శి మద్దెల సాంబయ్య గౌడ్,నెక్కొండ, చెన్నారావు పేట మండలాల మోకుదెబ్బ అధ్యక్షులు లింగాల వెంకట్ గౌడ్,గోడిశాల మల్లయ్య గౌడ్,పులి ప్రసాద్ గౌడ్,బీసీ సంఘం డివిజన్ ప్రధాన కార్యదర్శి సాంబరాతి మల్లేశం, మాచర్ల నారాయణ గౌడ్,బూరగాని సతీష్ గౌడ్, వెంకటేశ్వర్లు గౌడ్,తదితరులు పాల్గొన్నారు.

## భారత్ నుంచి లోకో పైలట్‌లను రిక్రూట్ చేసుకున్న జర్మన్ రైల్వే..




న్యూఢిల్లీ: జర్మనీకి చెందిన ప్రభుత్వ రైల్వే కంపెనీ డ్యూయిష్ బాన్ (డీబీ) తన గ్లోబల్ ప్రాజెక్టుల కోసం భారతదేశం నుంచి లోకో పైలట్‌లను నియమించుకోవడం ప్రారంభించింది. మెట్రో సిస్టమ్స్ కోసం కన్సల్టెన్సీ, ఆపరేషన్స్, మెయింటెనెన్స్‌ని అందించడం ద్వారా కంపెనీ భారతీయ మార్కెట్‌లోకి కూడా విస్తరించాలనుకుంటోంది. భారతదేశంలోని అనేక నగరాల్లో మెట్రో ప్రాజెక్టుల పనులు జరుగుతున్నాయి. కంపెనీ ఇటీవలే భారతదేశపు మొట్టమొదటి ప్రాంతీయ వేగవంతమైన రైలు రవాణా సేవ అనగా నమో భారత్‌ను నడుపుతూ ఒక సంవత్సరం పూర్తి చేసింది. జూలై 2022లో, డీబీ ఢిల్లీ-ఘజియాబాద్-మీరట్ ఆర్ఆర్‌టీఎస్ ని 12 సంవత్సరాల పాటు నిర్వహించడానికి హక్కులను పొందింది. డీబీ ఇంటర్నేషనల్ ఆపరేషన్స్ సీఈవో నికో వార్బనోఫ్.. జర్మనీలో రైలు డ్రైవర్ల కొరత ఉందని, గ్లోబల్ ప్రాజెక్టులలో భారతీయ ఉద్యోగులను ఉపయోగించాలనుకుంటున్నామని ఓ జాతీయ మీడియాకు తెలిపారు. దాదాపు 100 మంది ఉద్యోగులకు గ్లోబల్ పాత్రల కోసం శిక్షణ ఇచ్చినట్లు కంపెనీ అధికారులు వెల్లడించారు. కంపెనీకి భారతదేశంలో 600 మంది ఉద్యోగుల అవసరం ఉంది. ఘజియాబాద్‌లోని దుహై, పరిసర ప్రాంతాల నుంచి కంపెనీ ఉద్యోగులను నియమించుకున్నట్లు వార్బనోఫ్ చెప్పారు. తాము ఒక సంవత్సరం క్రితం భారతదేశంలో కార్యకలాపాలను ప్రారంభించామని.. తమ 600 మంది ఉద్యోగులతో 42 కి.మీ విస్తీర్ణంలో విజయవంతంగా ఆర్ఆర్‌టీఎస్ సేవలను నడుపుతున్నామని నికో వార్బనోఫ్ అన్నారు. కంపెనీకి భారత్ వ్యూహాత్మక మార్కెట్ అని ఆయన కొనియాడారు. జూలై 2022లో 12 సంవత్సరాల పాటు ఢిల్లీ-మీరట్ ఆర్ఆర్‌టీఎస్ నిర్వహణ హక్కులను కంపెనీ పొందింది. ఈ ఒప్పందం విలువ ?1,000 కోట్ల కంటే ఎక్కువ. సమగ్ర ఆపరేషన్, నిర్వహణ బాధ్యతను ప్రైవేట్ పార్టీకి అప్పగించడం ఇదే మొదటిసారి.ం

## ఇరాన్ సుప్రీంలీడర్‌కి తీవ్ర అస్వస్థత..
## ఇజ్రాయిల్ దాడి తర్వాత కీలక విషయం..



ఇరాన్ సుప్రీం లీడర్ ఆయతొల్లా అలీ ఖమేనీ అస్వస్థతకు గురైనట్లు వార్తలు వస్తున్నాయి. శనివారం ఇరాన్‌పై ఇజ్రాయిల్ దాడుల తర్వాత ఈ విషయం వెలుగులోకి వచ్చింది. ది న్యూయార్క్ టైమ్స్ ప్రచురించిన ఒక నివేదిక ప్రకారం, ఖమేనీ రెండవ పెద్ద కుమారుడు, మొజ్తాబా ఖమేనీ (55) అతని తర్వాత సుప్రీంలీడర్‌గా ఎన్నికలయ్యే అవకాశం కనిపిస్తోంది. 85 ఏళ్ల ఖమేనీ పరిస్థితి విషమంగా ఉన్నట్లు వార్తలు వస్తున్నాయి. ఇస్లామిక్ రెవల్యూషనరీ గార్డ్స్ కార్ఫ్ కూడా అతడి తర్వాత దేశ బాధ్యతలు తీసుకుంటారనే దానిపై క్లారిటీ ఇవ్వాల్సి ఉంది. రెహెల్లా ఖమేనీ మరణించిన తర్వాత 1989 నుంచి అయతొల్లా ఖమేనీ ఇరాన్ అత్యున్నత నాయకుడిగా ఉన్నారు. ఈ ఏడాది ఇరాన్ అధ్యక్షుడు ఇబ్రహీం రైసీ హెలికాప్టర్ ప్రమాదంలో మరణించిన తర్వాత వారసత్వంపై ఆందోళనలు నెలకొన్నాయి. రైసీ మరణించిన నుంచి వారసత్వంపై అంతర్గత పోరు నడుస్తున్నట్లు సమాచారం. ఇదిలా ఉంటే, అక్టోబర్ 01న ఇజ్రాయిల్‌పై ఇరాన్ దాడులుకు ప్రతిగా శనివారం ఇరాన్‌లోని నిర్దిష్ట లక్ష్యాలపై ఇజ్రాయిల్ దాడులు చేసింది. ఏకంగా వందకు పైగా ఎఫ్-35 స్టెల్త్ ఫైటర్ జెట్లు ఈ దాడుల్లో పాల్గొన్నట్లు తెలుస్తోంది. ఈ దాడికి తప్పకుండా ప్రతీకారం ఉంటుందని మరోవైపు ఇరాన్ హెచ్చరించింది.

## జన్వాడ ఫాంహౌస్ రేవ్ పార్టీలో అసలేం జరిగింది?



**హైదరాబాద్, :** హైదరాబాద్ శివార్లలో డ్రగ్స్, రేవ్ పార్టీ విషయంపై మెదక్ బీజేపీ ఎంపీ రఘునందన్ రావు స్పందించారు. శని, ఆదివారాలు వచ్చాయంటే రేవ్ పార్టీలో అంటూ వెచ్చల విడిగా డ్రగ్స్ దందా జరుగుతోందన్నారు. విదేశా మాదక ద్రవ్యాలతోపాటు కొకైన్ విచ్చలవిడిగా నగరంలో డ్రగ్స్ దందా చేస్తున్నారని అన్నారు. శనివారం రాత్రి హైదరాబాద్ శివార్లలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ బావమరిది రాజ్ పాకాల ఫాంహౌస్‌లో అర్ధరాత్రి రేవ్ పార్టీ జరిగిందని వార్తలు వచ్చాయన్నారు. శనివారం రిజర్వుడ్ కాలనీలోని రాజ్ పాకాల (కేటీఆర్ బావమిరిది) ఫాంహౌస్‌లో ఏం జరిగిందో బయటపెట్టాలని మెదక్ ఎంపీ రఘునందన్ రావు డిమాండ్ చేశారు. ఆదివారం గజ్వేల్‌లో మీడియాతో ఆయన మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వ వైపు డ్రగ్స్ రహిత తెలంగాణ చేస్తామంటూ ప్రకిస్తుంటే.. మరోవైపు, శని, ఆదివారాలు వచ్చాయంటే రేవ్ పార్టీలని, రావుల పార్టీలని విచ్చలవిడిగా డ్రగ్స్ దందా జరుగుతుందన్నారు. విదేశీ మాదక ద్రవ్యాలతోపాటు ఫారిన్ లిక్కర్, కొకైన్ తీసుకొచ్చి భాగ్యనగరంలో డ్రగ్స్ దందా చేస్తున్నారని అన్నారు. శనివారం రాత్రి జాన్వాడ ఫాంహౌస్‌లో అర్ధరాత్రి రేవ్ పార్టీ జరుగుతుందని, అందులో చాలా మందివీఐపీల పిల్లలు ఉన్నారని వార్తలు వినిపిస్తున్నాయని చెప్పారు. వెంటనే రాజ్ పాకాల ఫాంహౌస్ రేవ్ పార్టీలో ఏ జరిగిందో సీసీటీవీ ఫుటేజీ విడుదల చేయాలని రఘునందన్ రావు డీజీపీ జితేందర్ కోరారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఆ ఫాంహౌస్ యజమాని రాజ్ పాకాలతో కుమ్మక్కు కాకపోతే.. డీజీపీ ఆ ఫాంహౌస్ చుట్టూ ఉన్న సీసీటీవీ ఫుటేజీని వెంటనే రిలీజ్ చేయాలని రఘునందన్ రావు డిమాండ్ చేశారు. సమయం మించిపోతే సీసీటీవీ ఫుటేజీ ఎడిట్ చేసి, సాక్ష్యాలు తారుమారు చేసే అవకాశం ఉందని ఎంపీ రఘునందన్ రావు అన్నారు.

## బెంగాల్‌లో శాంతి నొలకొనాలంటే సరిహద్దు చొరబాట్లు ఆగాలి




కోల్‌కతా: బంగ్లాదేశ్ నుంచి ఇండియాకు అక్రమ వలసలతో దేశంలో శాంతికి విఘాతం కలుగుతోందని కేంద్ర హోంమంత్రి అమిత్‌షా ఆందోళన వ్యక్తం చేశారు. సరిహద్దు చొరబాట్లను నిలిపివేస్తేనే పశ్చిమబెంగాల్ లో శాంత నెలకొంటుందని అన్నారు. బెంగాల్‌లో ఇండియా-బంగ్లాదేశ్ సరిహద్దుల వెంబడి పెట్రాపోల్ ల్యాండ్ పోర్ట్ వద్ద కొత్త ప్యాసింజర్ టెర్మినల్ భవనాన్ని ఆయన ఆదివారంనాడు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 2026లో భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వస్తే బంగ్లాదేశ్ నుంచి అక్రమ వలసలకు కళ్లెం వేస్తామని హామీ ఇచ్చారు. ''సరిహద్దులు అతిక్రమణను అడ్డుకునేందుకు చట్టపరమైన మార్గం లేనప్పుడు అక్రమ వలసలు చోటుచేసుకుంటాయి. అక్రమ వలసలు ఇండో-బంగ్లాదేశ్ శాంతికి విఘాతం. బెంగాల్ ప్రజలకు నేను ఒక విషయం చెప్పదలచుకున్నాను. 2026లో మార్పును కోరుకోండి. మేము ఈ చొరబాట్లకు అడ్డుకట్ట వేస్తాం. చొరబాట్లు ఆగిపోతేనే బెంగాల్‌లో శాంతి సాధ్యం" అని అమిత్‌షా స్పష్టం చేశారు. పెట్రాపోల్ ల్యాండ్ పోర్ట్ వద్ద టెర్మినల్ భవన నిర్మాణానికి రూ.500 కోట్లు వెచ్చించారు. బెంగాల్‌లో శాంతిని నెలకొల్పేందుకు ల్యాండ్ పోర్టులు చాలా ముఖ్యమని అమిత్‌షా ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఇరుదేశాల మధ్య కనెక్టివిటీ, సత్సంబంధాల మెరుగుకు ల్యాండ్ పోర్టులు అవసరమని అన్నారు. ఇందువల్ల ఉభయదేశాల మధ్య వాణిజ్య సంబంధాలు కూడా బలోపేతమవుతాయని చెప్పారు. బెంగాల్ అభివృద్ధి కోసం ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పంపుతున్న నిధులను టీఎంసీ ప్రభుత్వం దోచుకుంటోందని ఆయన ఆరోపించారు. గత పదేళ్ల ఎన్డీయే హయాంలో బెంగాల్‌కు రూ.56,000 కోట్లు ఇచ్చిందని, ఆ సొమ్ము ఎన్ఆర్ఈజీఏ లబ్ధిదారులకు ఇచ్చారా? తృణమూల్ కాంగ్రెస్ వర్కర్ల చేతుల్లోకి వెళ్లిపోయాయా? అని తాను ఈరోజు ప్రశ్నిస్తున్నానని అన్నారు. దీనిపై దయచేసి ఇన్వెస్టిగేషన్ చేయాలన్నారు. 2026లో రాజకీయ మార్పును రాష్ట్రంలో తీసుకురావాలని ప్రజలకు అమిత్‌షా పిలుపునిచ్చారు.

# ఏక్ స్టేట్ -ఏక్ పోలీస్ వ్యవస్థ వారికి అవసరం!



కొత్తగా ఏర్పడిన తెలంగాణ రాష్ట్రంలో ప్రజలందరి జీవితాల్లో పాటుగా బెటాలియన్ కానిస్టేబుల్ కుటుంబాల బతుకులు కూడా మారుతాయనే ఆకాంక్షతో ఎదురుచూసిన వారి కుటుంబాల్లో నిరాశే మిగిలింది. బెటాలియన్ పోలీస్ కానిస్టేబుల్ కుటుంబాల్లో గత కొన్ని సంవత్సరాలుగా దాగివున్న అసంతృప్తి పెల్లుబికి ఆందోళనగా మారి, అది రాష్ట్ర రాజధానిని చుట్టుముట్టింది. గతంలో రాజకీయ పార్టీలు ఏక్ పోలీస్ వ్యవస్థ ఏర్పాటు విషయంలో పోలీస్ కానిస్టేబుల్ ఉద్యోగస్తులకు ఇచ్చిన హామీలు నెరవేరలేదు. సమకాలీన సమాజంలో ప్రాధాన్యత లేని ఈ బెటాలియన్ పోలీస్ వ్యవస్థ నిర్వహణ కూడా రాష్ట్ర ప్రభుత్వానికి ఆర్థిక భారంగా మారుతున్న తరుణంలో తెలంగాణ రాష్ట్రంలో బెటాలియన్ స్పెషల్ పోలీస్ వ్యవస్థను రద్దు చేసి 'ఏక్ స్టేట్ -ఏక్ పోలీస్' విధానం తీసుకొని రావడం ద్వారా కానిస్టేబుల్‌ల కుటుంబాల జీవితాల్లో గుణాత్మక మార్పులు సాధ్యం అవుతాయి. నాడు మలిదశ తెలంగాణ ఉద్యమంలో కానిస్టేబుల్ కృష్ణయ్య ముదిరాజ్, డీఎస్పి నళిని, కానిస్టేబుల్ శ్రీనివాస్ గౌడ్ లాంటి ఎందరో పోలీస్ వీరుల ఉద్యమ స్ఫూర్తితో ఉవ్వెత్తున ఎగసిన ఉద్యమం.. నేడు తెలంగాణలో పోలీసు కుటుంబాలు న్యాయబద్ధమైన హక్కులకై రోడ్డుకెక్కడం చాలా బాధాకరమైన విషయం. బ్రిటిష్ కాలం నాటి పాత పోలీస్ వ్యవస్థ విధానాన్ని బెటాలియన్ పోలీస్ వ్యవస్థలో నేటి స్వతంత్ర భారతదేశంలో కూడా అమలుపరచడం వలసవాద పాలనను తలపిస్తుంది.

### బెటాలియన్ పోలీస్ వ్యవస్థ ఉద్దేశం

నక్సల్స్ ప్రభావిత ప్రాంతాలలో పెరుగుతున్న వామపక్ష భావజాలాన్ని నియంత్రించేందుకు, నాడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా పనిచేసిన నారా చంద్రబాబు నాయుడు ఈ బెటాలియన్ పోలీస్ వ్యవస్థను బలోపేతం చేస్తూ, గ్రే హౌండ్స్ అనే కొత్త పోలీస్ వ్యవస్థను కూడా ఏర్పాటు చేశారు. కానీ, మలిదశ తెలంగాణ ఉద్యమం నేపథ్యంలో ఆ విప్లవ పార్టీలు కూడా తెలంగాణ రాష్ట్రంకై పోరాడాయి. ఇక తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన తదనంతరం నక్సల్ ప్రభావిత ప్రాంతాల్లో కూడా అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతూ, కొంతవరకు యువత ఆధునిక భావాల వైపు వెళుతున్నారు. దీంతో గత ముఖ్యమంత్రి కల్వ కుంట్ల చంద్రశేఖర్ రావు కూడా నక్సలిజం ప్రభావం తగ్గిందని ప్రకటించారు. సీఆర్పీఎఫ్ లాంటి కేంద్ర బలగాలు జాతీయ స్థాయిలో దేశ రక్షణలో బాధ్యత వహిస్తుంటే తెలంగాణ రాష్ట్రంలో స్పెషల్ పోలీస్ ఇండియన్ రిజర్వ్ అనే పేరుతో తెలంగాణ రాష్ట్ర బెటాలియన్ పోలీస్‌లను వివిధ రాష్ట్రాలలో పనిచేయించడం కూడా సహేతుకం కాదని గ్రహించాల్సిన వాస్తవం. అలాగే దేశంలో శాటిలైట్, ఇంటర్నెట్, జీపీఎస్ సదుపాయాల ద్వారా నిఘా వ్యవస్థలు కూడా పటిష్టమవుతున్న నేపథ్యంలో తెలంగాణ బెటాలియన్ స్పెషల్ పోలీస్ వ్యవస్థ అవసరం, మనుగడ నేడు ప్రశ్నార్థకంగా మారింది.

### సమస్య ఆవిర్భావం..

ఈ బెటాలియన్ స్పెషల్ పోలీస్ వ్యవస్థలో విధాన పరమైన అంశాలైన 'కంపెనీ మూమెంట్' అనే విధానంలో పోలీసులని ఒకచోట కొన్నిరోజుల వరకు కుటుంబానికి దూరంగా ఉంచడం జరుగుతుంది. ఈ కంపెనీ మూమెంట్ కారణంగా ఎన్నో పోలీస్ కుటుంబాలు అత్యవసర విషయాలకి తమ కుటుంబ పెద్ద దిక్కు అయిన ఉద్యోగి సమయానికి అందుబాటులో లేకపోవడంతో జరిగిన ప్రాణ, ఆర్థిక నష్టాలు వెలకట్టలేనివి. అంతేకాకుండా 'రోల్ కాల్' విధానం లో పోలీసు కానిస్టేబుల్ కచ్చితంగా ఉదయం, సాయంత్రం అందుబాటులో ఉండాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. దీనివల్ల ఒక ఉద్యోగి రోజుకు కనీసం 12 గంటలు సంబంధిత బెటాలియన్‌లోనే ఉండాల్సిన సందర్భం ఏర్పడుతుంది.

### అనైతిక బానిసత్వం ఇంకానా?

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో వీరిని రాత పరీక్షలు నిర్వహించకుండా కేవలం ఫిజికల్, దేహదారుఢ్య పరీక్షల ద్వారా ఎంపిక చేసినప్పటికీ, వారు నేడు ఉన్నతాధికారులుగా పదవీ విరమణ వయసుకి దగ్గరలో ఉన్నారు. వీరికి కనీసం పరిపాలనకు సంబంధించిన ప్రాథమిక విషయాలపై అవగాహన లేక కిందిస్థాయి కానిస్టేబుల్స్‌పై ఆధారపడుతున్నారు. అంతేకాకుండా, అనధికారికంగా అమలు అవుతున్న 'ఆర్డర్లీ' విధానంలో ప్రతీ ఉన్నత అధికారికి కొంతమంది బెటాలియన్ కానిస్టేబుల్‌లను అనుసంధానం చేసి, అనైతిక సేవలను, ఉద్యోగ మ్యానువల్‌లో లేని పనుల ను వారికి కేటాయిస్తూ, భయంతో కూడిన బలవంతపు వెట్టిచాకిరీ విధానంలోకి వారిని నెట్టివేసింది. ఈ బెటాలియన్ పోలీస్ వ్యవస్థలో ఉన్న అంతర్గత అధికారిక ఒత్తిడి, వివక్షల కారణంగా ఎంతోమంది కానిస్టేబుల్ ఉద్యోగులు ఆత్మహత్యలు చేసుకున్న సందర్భాలు కూడా ఉన్నాయి. కానీ, ఇప్పటివరకు ఆత్మహత్యలపై ఒక్క నిజనిర్ధారణ కమిటీని కూడా నియమించకపోవడం గమనార్హం.

### ఇది కుల వ్యవస్థలో భాగమే..!

ఒకే పోలీసు నియామక బోర్డు ద్వారా ఎంపికైనా భిన్న విభాగ పోలీస్ వ్యవస్థలలో బెటాలియన్ వ్యవస్థకు సంబందించిన పోలీసు ఉన్నతాధికారులు కంపెనీ మూమెంట్ సంబంధించిన వ్యవహారాల్లో పోలీస్ స్టేషన్‌లను కేటాయించినప్పుడు సివిల్, ఏ.ఆర్ లాంటి ఇతర పోలీసు విభాగాల నుండి వివక్షలకు గురికావడం ఒక రకమైన కుల వ్యవస్థని తలపిస్తుంది. గతంలో తమిళ చిత్ర పరిశ్రమలో రైటర్, విడుదల వంటి సినిమాలు పోలీస్ వ్యవస్థలోని వివక్షని సమాజానికి తెలిపే ప్రయత్నం చేసి, ఆయా రాష్ట్రాలలో పోలీస్ వ్యవస్థలో సంస్కరణలకై పరోక్ష కృషి చేయడం జరిగింది. కానీ తెలుగు సినిమా పరిశ్రమ నుంచి ఇలాంటి సామాజిక పరమైన అంశాలతో చిత్రాలు నిర్మించలేకపోవడం గమనార్హం.

### రక్షించే వారికే రక్షణ కరువై..

ఎన్నో సంవత్సరాలుగా నష్టపోతున్న పోలీస్ కానిస్టేబుల్ 'కార్మిక' కుటుంబాలు డిమాండ్ చేస్తున్న అంశాలు.. 'ఒకే రాష్ట్రం ఒకే పోలీస్' విధానాన్ని అమలుపరచడం, ఒకే పనిపై వాళ్లని నియమించడం, వారికి ఎనిమిది గంటల పని విధానాన్ని కల్పించడం. కానిస్టేబుల్స్‌నీ వివక్షకు గురి చేయకుండా, అనైతిక బానిసత్వం నుంచి విముక్తి కలిగించి వృత్తిపరంగా గౌరవప్రదమైన జీవితాన్ని కల్పించాలి. కుటుంబానికి దూరంగా ఉంచి, వారి పిల్లల భవిష్యత్తుకి ఆటంకం కలిగించకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. తెలంగాణ రాష్ట్రంలో ప్రతీ కుటుంబాన్ని, ప్రభుత్వాన్ని కాపాడే పోలీస్ వ్యవస్థలోని కానిస్టేబుల్ కుటుంబాలకి రక్షణ నేడు కరువు అయింది. సమకాలీన సమాజంలో ప్రాధాన్యత లేని ఈ బెటాలియన్ పోలీస్ వ్యవస్థ నిర్వహణ కూడా రాష్ట్ర ప్రభుత్వానికి ఆర్థిక భారంగా మారుతున్న తరుణంలో తెలంగాణ రాష్ట్రంలో బెటాలియన్ స్పెషల్ పోలీస్ వ్యవస్థను రద్దు చేసి 'ఏక్ స్టేట్ -ఏక్ పోలీస్' విధానం తీసుకొని రావడం ద్వారా కానిస్టేబుల్‌ల కుటుంబాల జీవితాల్లో గుణాత్మక మార్పులు సాధ్యం అవుతాయి.

# ఎన్నికల వేళ...!



అమెరికా అధ్యక్ష ఎన్నికలు మరింత దగ్గరకొచ్చిన తరుణంలో, ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్ మీద వాల్‌స్ట్రీట్ జర్నల్ ఒక కథనాన్ని ప్రచురించింది. రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌తో రెండేళ్ళనుంచి ఎలాన్ మస్క్ సన్నిహిత సంబంధాలు కొనసాగిస్తున్నారని, వ్యక్తిగత అంశాలనుంచి వ్యాపార వాణిజ్యాలు, యుద్ధాలు, అంతర్జాతీయ సంబంధాలు కూడా వారిద్దరూ చర్చించుకుంటున్నారని వాల్‌స్ట్రీట్ జర్నల్ ఆరోపించింది. మస్క్‌తో వ్లాదిమిర్ పుతిన్ ఒక సందర్భంలో చైనాకు అనుకూలంగా మాట్లాడారని, స్టార్‌లింక్ శాటిలైట్ నెట్‌వర్క్‌ను తైవాన్ మీద యాక్టివేట్ చేయకుండా చైనాకు సహకరించమని చెప్పారని సదరు పత్రిక రాసింది. పుతిన్‌తో మస్క్ సాన్నిహిత్యం పతాకస్థాయిలో ఉన్నదని ఈ కథనం సారాంశం. ఉక్రెయిన్‌తో యుద్ధం చేస్తున్న రష్యాకు తన స్టార్‌లింక్ ద్వారా ఎలాన్‌మస్క్ సహకరిస్తున్నాడని ఇప్పటికే ఆరోపణలు రావడం, అవన్నీ అబద్ధాలని ఈ టెస్లా అధినేత ఖండించడం తెలిసిందే. ఈ కొత్త కథనాన్ని క్రెమ్లిన్ ప్రతినిధి కొట్టిపారేశారు. గతంలోనూ పుతిన్‌తో మస్క్ మాట్లాడారన్న ఆరోపణలు రావడం, అవి నిజం కాదని రష్యా అనడం తెలిసిందే. 2022లో ఒకే ఒక్కసారి వారిద్దరి మధ్యా అది కూడా అంతరిక్షరంగానికి సంబంధించి మాత్రమే సంభాషణ జరిగిందని రష్యా అప్పట్లో చెప్పింది. అయితే, రష్యా అధ్యక్షుడితో మస్క్ సంబంధాల గురించి, కీలకమైన అంశాలతో వెలువడిన ఈ వాల్‌స్ట్రీట్ కథనం దేశభద్రతకు సంబంధించి అమెరికా ప్రభుత్వానికి పరోక్షంగా ఓ సవాల్ విసిరింది. స్పేస్ ఎక్స్ సహా మస్క్‌కు చెందిన చాలా సంస్థలు అమెరికా సైన్యంతోనూ, ప్రభుత్వ సంస్థలతోనూ భాగస్వామ్యంలోనూ, విస్తృతమైన లావాదేవీల్లోనూ ఉన్న విషయం తెలిసిందే. దాదాపు మూడువందలకోట్ల డాలర్ల ఒప్పందాల కారణంగా, మస్క్ సంస్థల వద్ద అత్యంత కీలకమైన సమాచారం ఉంటుంది. ప్రభుత్వ విభాగాలన్నీ ఆయన స్టార్‌లింక్ సేవలను వినియోగించుకుంటున్నాయి. కనుక, పుతిన్‌తో సాన్నిహిత్యం మీద ఈ కొత్త కథనం చిన్న విషయమేమీ కాదు. అమెరికా మాజీ అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్‌నూ, ఆయన మళ్ళీ అధ్యక్షుడు కావడానికి కోట్లు కుమ్మరిస్తున్న ప్రపంచ కుబేరుడు మస్క్‌నీ ఏకకాలంలో గురిపెట్టిన కథనం ఇది. అమెరికా బద్ధశత్రువు పుతిన్‌తో ట్రంప్‌కు అవధులు లేని దోస్తీ ఉన్నదని, ట్రంప్ తొలి విజయంలోనూ పుతిన్ హస్తం ఉన్నదని అప్పట్లోనే అనేక కథనాలు వచ్చాయి. గత ఎన్నికల్లో ఆఖరుక్షణం వరకూ ఆయనను నిలబెట్టేందుకు పుతిన్ రహస్య కుట్రలు చేశారన్న విమర్శలూ వచ్చాయి. అమెరికా అధ్యక్షుడుగా దిగిపోయిన తరువాత కూడా ట్రంప్-పుతిన్ మధ్య రహస్యబంధం కొనసాగుతోందని చాలా కథనాలు వచ్చాయి. పాత్రికేయుడు బాబ్‌వూడ్‌వర్డ్ తన పుస్తకంలో, పుతిన్‌కు ట్రంప్ కొవిడ్ టెస్ట్ కిట్లు పంపించారని, ఇద్దరూ రోజూ చాటింగ్ చేసుకుంటారని రాశారు. కొవిడ్ కిట్లు పంపిన మాట నిజమే కానీ, టచ్‌లో ఉండటం మాత్రం అబద్ధమని రష్యా అంటోంది. ట్రంప్‌కు వ్యతిరేకంగా సాగుతున్న పలువిచారణల్లో అమెరికా అంతర్గత వ్యవహారాల్లో పుతిన్ జోక్యం, పదవీచ్యుతుడైన తరువాత పుతిన్‌తో సంబంధాల అంశం కూడా ఉన్నాయి. ఇప్పుడు వాల్‌స్ట్రీట్ జర్నల్ కథనం ట్రంప్‌కు అత్యంత సన్నిహితుడైన మస్క్ సైతం శత్రువు చేయి కలిపాడని అంటోంది. తాను రేపు అధికారంలోకి వస్తే మస్క్‌కు సమస్త వ్యవస్థలను ప్రక్షాళించే కీలకమైన పదవిని కట్టబెడతానని ట్రంప్ గతంలోనే ప్రకటించారు. మంత్రికావచ్చు లేదా సలహాదారుగా చక్రం తిప్పవచ్చు అని ముందే ప్రకటించారు. ట్రంప్ అధ్యక్షుడైతే సెల్ఫ్ డ్రైవింగ్ కార్లకు సంబంధించిన నిబంధనల సడలింపు సహా తాను ఏయే ప్రతిపాదనలు చేయబోతున్నానో మస్క్ కూడా సెలవిచ్చారు. తాను అధికారంలోకి రాగానే ఉక్రెయిన్ యుద్ధం ఆగిపోతుందని ట్రంప్ హామీ ఇవ్వడం, ఉక్రెయిన్ కొన్ని భూభాగాలను రష్యాకు వదులుకొని, నాటోలో చేరనని హామీ ఇవ్వాలంటూ మస్క్ ప్రతిపాదించడం తెలిసిన విషయాలే. ఉక్రెయిన్‌తో యుద్ధంలో తన స్టార్‌లింక్ సాటిలైట్ సర్వీసుల ద్వారా రష్యాకు కీలకమైన సమయాల్లో మస్క్ సహకరిస్తున్నారన్న ఆరోపణలు ఎప్పటినుంచో ఉన్నాయి. ప్రస్తుతం ట్రంప్ పక్షాన మస్క్ స్వయంగా ఎన్నికల ప్రచారంలోకి దిగడమే కాక, వందలకోట్ల డాలర్ల విరాళాలు ఇస్తున్నారు. కీలకమైన రాష్ట్రాల్లో ఓటర్లను ప్రభావితం చేసేందుకు ఏవేవో పథకాలు, ప్రతిపాదనలతో డబ్బు ఎరవేస్తున్నారు. అమెరికా ఓటర్లమీద మస్క్ విన్యాసాలు, ఈ సరికొత్త కథనం ఏ మేరకు ప్రభావితం చూపుతాయో తెలియదు. కానీ, పరుగుపందెంలో విజేత ఎవరో తేలిపోతున్న ఈ ఆఖరుక్షణంలో ప్రత్యర్థుల పక్షాన ఇటువంటి కుట్రకథనాలు రావడంలో ఆశ్చర్యమేమీ లేదు అని రష్యా చేసిన వ్యాఖ్య మాత్రం విచిత్రమైనది.

# తాటాకు చప్పుళ్లకు ముకుతాడు



విమానాల్లో బాంబు పెట్టామంటూ గత కొన్ని రోజులుగా వస్తున్న బెదిరింపు కాల్స్, అటు పౌర విమానయాన శాఖను, ఇటు ప్రయాణికులను తీవ్ర ఇబ్బందుల పాలు చేస్తున్నాయి. ప్రభుత్వాన్ని ఇరకాటంలో పెట్టే ఉద్దేశంతో చేస్తున్న ఈ బెదిరింపుల వల్ల విమానాల రాకపోకల్లో తీవ్ర జాప్యం ఏర్పడటమే కాదు, కొన్ని విమానాలను దారి మళ్లించవలసి వస్తోంది. బాంబు పెట్టినట్లు కాల్ వచ్చిన వెంటనే సదరు విమానాన్ని, విమానాశ్రయాన్ని భద్రతా సిబ్బంది క్షుణ్ణంగా తనిఖీ చేశాక అది బెదిరింపు మాత్రమేనని తేలుతోంది. ఈ ప్రహసనమంతా పూర్తయ్యేసరికి నాలుగైదు గంటలు పట్టడం తో ప్రయాణికులు విమానయానమంటేనే బెదిరిపోయే పరిస్థితి దాపురించింది. విమానం గాల్లో ఉండగా, అందులో బాంబు పెట్టామంటూ వస్తున్న బెదిరింపుల వల్ల సదరు విమానాన్ని దగ్గరలోని విమానాశ్రయంలో ల్యాండ్ చేసి, తనిఖీ చేయవలసి వస్తోంది. గత పది రోజుల్లో సుమారు వందకు పైగా బెదిరింపు కాల్స్ రాగా, దర్యాప్తులో ఇవన్నీ నకిలీవేనని నిర్ధారణ అయ్యాయి. ఇలాంటి బెదిరింపు కాల్స్ మన దేశంలోనే కాకుండా, బ్రిటన్, జర్మనీల నుంచి కూడా వస్తున్నట్లు భారత నిఘా సంస్థలు పసిగట్టాయి. డార్క్‌వెబ్ ద్వారా ఈ కాల్స్, ఇ మెయిల్స్‌లో వస్తున్న ఈ బెదిరింపులను పసిగట్టి, నిందితులను సకాలంలో పట్టుకోవడం నిఘా సంస్థలకు సవాల్‌గా మారింది. సాధారణంగా మానసిక పరిపక్వత లేనివాళ్లు, గతంలో తాము పనిచేసిన పౌర విమానయాన సంస్థపై ద్వేషం పెంచుకున్న మాజీ ఉద్యోగులు, ప్రాంక్ కాల్స్‌కు అలవాటు పడిన యువతీ యువకులు బెదిరింపు కాల్స్ చేస్తూ ఉంటారు. ఇటీవల బెదిరింపు కాల్ చేసి మూడు అంతర్జాతీయ, నాలుగు దేశీయ విమానాల రాకపోకలకు అంతరాయం కలిగించిన చత్తీస్‌గఢ్‌కు చెందిన 17 ఏళ్ల యువకుడు బహుశా ఇదే కోవకు చెందినవాడై ఉండవచ్చు. సకాలంలో విమానం అందుకోలేని ప్రయాణికులు కూడా బెదిరింపు కాల్స్ చేస్తున్నవారి జాబితాలో ఉంటున్నారు. గత ఏడాది బీహార్ విమానాశ్రయంలో తన లగేజీ తప్పిపోవడంతో విమానాన్ని ఆలస్యం చేసేందుకు ఓ ప్రయాణికుడు బెదిరింపు కాల్ చేసిన విషయం ఈ సందర్భంగా ప్రస్తావనార్హం. ప్రపంచంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న భారత పౌర విమానయాన సంస్థ.. వైమానిక రంగంలో తనదైన ముద్రవేస్తోంది. 33 అంతర్జాతీయ, 150కి పైగా దేశీయ విమానాశ్రయాలతో నిత్యం లక్షలాది మందిని భారత విమానాలు గమ్యస్థానాలకు చేరుస్తున్నాయి. బెదిరింపు కాల్స్ మొదలు కావడానికి ఒక రోజు ముందు, అంటే.. అక్టోబర్ 14న కేవలం ఒక్క రోజులోనే భారత విమానాలు సుమారు ఐదు లక్షల మందిని గమ్యస్థానాలకు చేర్చాయంటే ప్రజా రవాణా రంగంలో విమానయాన సంస్థల ప్రాముఖ్యత ఏమిటో అర్థమవుతుంది. ఇలాంటి దశలో మొదలైన బెదిరింపు కాల్స్ భారత వైమానిక మార్కెట్‌ను దెబ్బతీసే ప్రమాదం ఉందన్న ఆందోళనలు సర్వత్రా వ్యక్తమవుతున్నాయి. బెదిరింపు కాల్స్ వెనుక ఉగ్రకోణం ఉన్నదనే అనుమానాలు కూడా లేకపోలేదు. ఖలిస్తాన్ ఉగ్రవాది గురుపత్వంత్ సింగ్ పన్నూ తాజాగా చేసిన ఓ ప్రకటన దీనికి బలం చేకూర్చే విధంగా ఉంది. ఎయిరిండియా విమానాలను టార్గెట్ చేస్తూ, నవంబర్ 1- 19 తేదీల మధ్య ఆ విమానాలలో ప్రయాణించవద్దంటూ పన్నూ చేసిన హెచ్చరిక ప్రయాణికులలో ఆందోళన రేకెత్తిస్తోంది. వేర్పాటువాద సంస్థ సిఖ్స్ ఫర్ జస్టిస్ వ్యవస్థాపకులలో ఒకడైన ఈ ఉగ్రవాది, ఇలాంటి హెచ్చరికలు జారీ చేయడం ఇదే మొదటిసారి కాదు. భారత ప్రభుత్వం ఉగ్రవాదిగా ప్రకటించడంతో ప్రస్తుతం అమెరికాలో తలదాచుకున్న పన్నూ, భారత్‌ను ఇరకాటంలో పెట్టేందుకు దొరికిన ఏ అవకాశాన్నీ వదులుకోడన్నది గత చరిత్రను తిరగేస్తే తెలుస్తుంది. బెదిరింపు కాల్స్‌కు పాల్పడేవారిని నో ఫ్లై జాబితాలో చేర్చడంతోపాటు జీవితఖైదు విధించేలా చట్టాలను మార్చబోతున్నామంటూ విమానయాన శాఖ మంత్రి చేసిన ప్రకటన ఆహ్వానించదగినదే. అయితే దీనిని కేవలం వైమానిక రంగానికి మాత్రమే పరిమితం చేయకుండా, ఏ సంస్థకు లేదా ఏ వ్యక్తికి బెదిరింపు కాల్ వచ్చినా, నిందితులకు ఈ చట్టాన్ని వర్తింపజేసేలా చేయడం ఉత్తమం. విమానయాన రంగానికే కాకుండా, రైల్వేలకు, బస్ స్టేషన్లకు, వ్యాపార వాణిజ్య సముదాయాలకు, ఆస్పత్రులకు, విద్యాసంస్థలకు కూడా ఇలాంటి బెదిరింపులు రావడం ఇటీవలి కాలంలో పరిపాటిగా మారిన నేపథ్యంలో బెదిరింపు కాల్స్‌కు పాల్పడేవారిపై ఉక్కుపాదం మోపేందుకు సమగ్రమైన చట్టాన్ని తీసుకురావడం శ్రేయస్కరం.

# సుధీర్ బ్యూటీ.. మైండ్ బ్లాక్ చేసేసిందిగా!




కోలీవుడ్ బ్యూటీ దివ్య భారతి.. తొలి సినిమాతోనే ఓవర్ నైట్ స్టార్ డమ్ ను సంపాదించుకున్న విషయం తెలిసిందే. జీవీ ప్రకాష్ కుమార్ హీరోగా నటించిన బ్యాచిలర్ మూవీతో సినీ ఇండస్ట్రీలోకి అడుగు పెట్టారు. మొదటి సినిమాతో సరైన హిట్ అందుకోలేకపోయినా.. యాక్టింగ్ తో మాత్రం మంచి మార్కులు కొట్టేశారు. తన సహజ నటనతో విమర్శకుల నుంచి కూడా ప్రశంసలు దక్కించుకున్నారు. రొమాంటిక్ సీన్స్ లో ఓ రేంజ్ లో యాక్ట్ చేసి విపరీతంగా ఆకట్టుకున్నారు. బ్యాచిలర్ మూవీలో సాంగ్స్ ఫుల్ పాపులర్ అయ్యాయి. పెన్నే పెన్నే సాంగ్ తో కుర్రకారును ఫిదా చేశారు దివ్యభారతి. ఆ తర్వాత 2022లో డైరెక్టర్ అంజనా అలీ ఖాన్ దర్శకత్వం వహించిన మధిల్ మేల్ కాదల్ చిత్రంతో మరింత ఫేమస్ అయ్యారు. రీసెంట్ గా ప్రేక్షకుల ముందుకు వచ్చి బ్లాక్ బస్టర్ హిట్ అయిన కోలీవుడ్ స్టార్ హీరో విజయ్ సేతుపతి మహారాజ చిత్రంలో క్యామియో రోల్ పోషించారు. ప్రస్తుతం పలు సినిమాల్లో నటిస్తున్నారు. టాలీవుడ్ లో గోట్ మూవీలో ప్రస్తుతం సుధీర్ సరసన దివ్య భారతి యాక్ట్ చేస్తున్నారు. ఇప్పటికే ఆ సినిమా నుంచి మేకర్స్ విడుదల చేసిన సాంగ్స్, పోస్టర్స్ తో దివ్య భారతి ఆకట్టుకున్నారు. అయితే సినిమాల్లోకి రాకముందు సీరియల్స్, షార్ట్ ఫిల్మ్స్ లో నటించిన ఆమె.. మోడల్ కూడా. అందుకే అందాల ఆరబోతలో తగ్గేదేలే అన్నట్లు సందడి చేస్తుంటారు. ఎప్పటికప్పుడు తన గ్లామరస్ పిక్స్ తో సోషల్ మీడియాను ఓ ఊపు ఊపేస్తుంటారు. నెట్టింట దివ్య భారతి గ్లామర్ ఫోటోలు ఎప్పుడూ వైరల్ అవుతూనే ఉంటాయి. తాజాగా బ్లాక్ కలర్ స్టైలిష్ డ్రెస్ లో దిగిన పిక్స్ ను షేర్ చేశారు. ప్రపంచంలో ప్రేమ అనేది ఆశ అంటూ క్యాప్షన్ ఇచ్చారు. తన అందాలతో అందరినీ మైమరపించారు. తన లుక్స్ తో ఫిదా చేశారు. అందచందాలతో ఆకట్టుకున్నారు. రకరకాల పోజుల్లో అదరగొట్టారు. థై షోతో కుర్రాళ్లను ఫ్లాట్ ఆక చేశారు. గ్లోరియస్ స్కిన్ టోన్ తో మైండ్ బ్లాక్ చేశారు. ప్రస్తుతం దివ్య భారతి కొత్త పిక్స్.. సోషల్ మీడియాలో ఓ రేంజ్ లో వైరల్ అవుతున్నాయి. నెటిజన్లు లైకుల వర్షం కురిపిస్తున్నారు. కామెంట్ సెక్షన్ నింపేస్తున్నారు. మేడమ్ సర్ మేడమ్ అంతే అని కొనియాడుతున్నారు. ముద్దుగుమ్మ అందానికి ఫ్లాట్ అయ్యామని చెబుతున్నారు. తెలుగులో మంచి అవకాశాలు అందుకోవాలని ఆశిస్తున్నారు. మరి దివ్య భారతి.. ఫ్యూచర్ లో ఎలాంటి అవకాశాలు అందుకుంటారో వేచి చూడాలి.





# కేతిక శర్మ.. ట్రెడిషనల్ లుక్కులో కూడా అదే జోరు



కేతిక శర్మ.. ట్రెడిషనల్ లుక్కులో కూడా అదే జోరు తన క్యూట్ లుక్స్, గ్లామర్ ప్రెజెన్స్ తో యూత్ ని కట్టిపడేస్తోన్న కేతిక శర్మ మరోసారి అందర్నీ ఆశ్చర్యపరిచింది. తాజాగా ఆమె సోషల్ మీడియా ద్వారా పంచుకున్న ఫోటోలు వైరల్ అవుతూ, అందరి దృష్టిని ఆకర్షిస్తున్నాయి. “భయంకరమైన సోల్, ధైర్యంగల హృదయం మరియు దృఢమైన మనస్సు” అనే క్యాప్షన్‌తో ఫోటోలను షేర్ చేసింది. ఫ్యాషన్ ఫోటోషూట్‌లో కేతిక చూపించిన డిఫర్5 లుక్ సోషల్ మీడియాలో తెగ ట్రెండ్ అవుతోంది. / ఎక్కువగా గ్లామర్ డోస్ తో కనిపించే అమ్మడు ఈ ఈసారి ట్రెడిషనల్ లుక్ లో అదర గొట్టింది. బ్రాండెడ్ హాఫ్ సారీలో ఆమె చాలా స్టైలిష్ గా కనిపిస్తోంది. దానికితోడు అందమైన హ్యాండ్‌మేడ్ జ్యూవెలరీ, ట్రెడిషనల్ హేర్‌స్టైల్‌తో ఆమె లుక్ అభిమానులను మాయ చేస్తోంది. కేతిక ధరించిన ఆభరణాలు కూడా



ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఫోటో షూట్‌లో తన గ్లామర్ ని కంట్రోల్ చేస్తూ స్టన్నింగ్ లుక్ ని ప్రదర్శించడం అందరి హృదయాలను దోచుకుంది. అయితే, కేతిక సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉండటం వల్ల తన అభిమానులతో ఎప్పటికప్పుడు టచ్‌లో ఉంటుంది. ప్రస్తుత ట్రెండ్‌లో ఉన్న ఫ్యాషన్ స్టేట్‌మెంట్స్‌ను ఫాలో అవుతూ, తరచూ ఫోటోషూట్‌ల ద్వారా తన అందం, స్టైల్ చూపించడం కేతిక స్పెషాలిటీ. ఈ ఫోటోలు ఆమె ఫ్యాషన్ ఐకాన్ గా కూడా పాపులారిటీ తెచ్చాయి. కేతిక సినిమాల విషయానికి వస్తే, ‘రొమాంటిక్’, ‘లక్ష్య’, ‘రంగ రంగ వైభవంగా’, ‘బ్రో’ సినిమాలతో ప్రేక్షకుల ముందుకు వచ్చినా, ఆమె ఇంకా మంచి సక్సెస్ కోసం ఎదురు చూస్తోంది. అయితే తన సపరేట్ స్టైల్, క్యూట్ లుక్స్‌తో టాలీవుడ్ యూత్ లో మంచి ఫాలోయింగ్ ను సంపాదించుకుంది. ఇలాంటి ప్రత్యేక ఫోటోషూట్లతో కేతిక తన క్రేజ్ ను మరింత పెంచుకుంటూ ఉంది. మరి ఈ గ్లామర్ ఫోటో షూట్స్ ద్వారా అమ్మడు ఏమైనా కొత్త ఆఫర్స్ అందుకుంటుందేమో చూడాలి.

# పొట్టేల్ పొట్టేల్

**‘పొట్టేల్’ మూవీ రివ్యూ**

**నటీనటులు: యువచంద్ర-అనన్య నాగళ్ళ -అజయ్-నోయెల్-శ్రీకాంత్ అయ్యంగార్-బేబీ తనశ్వి చౌదరి-ఛత్రపతి శేఖర్-ప్రియాంక శర్మ తదితరులు**

**సంగీతం: శేఖర్ చంద్ర**

**ఛాయాగ్రహణం: మోనిష్ భూపతి రాజు**

**నిర్మాతలు: నిశాంక్ రెడ్డి కుడితి-సురేష్ కుమార్ సడిగె**

రచన-దర్శకత్వం: సాహిత్ మోతూరి గత కొన్ని నెలలుగా టాలీవుడ్లో చిన్న సినిమాలు బాగా ఆడుతున్నాయి. పేరున్న నటీనటులు.. టెక్నీషియన్లు లేకపోయినా మంచి కంటెంట్ తో చిన్న చిత్రాలు ప్రేక్షకుల ఆదరణ పొందుతున్నాయి. ఈ కోవలో చేరే సినిమాలా కనిపించింది.. పొట్టేల్. దీని ట్రైలర్ స్ట్రైకింగ్ గా ఉండి సినిమాపై అంచనాలు పెంచింది. యువచంద్ర-అనన్య నాగళ్ళ జంటగా కొత్త దర్శకుడు సాహిత్ మోతు?రి రూపొందించిన ఈ చిత్రం అంచనాలను ఏమేర అందుకుందో చూద్దాం పదండి. కథ: 70-80 దశకాల మధ్య పటేల్ వ్యవస్థ నడుస్తున్న సమయంలో గుర్రంగట్టు అనే తెలంగాణ పల్లెటూరిలో సాగే కథ ఇది. ఊరిలో పటేల్ కుటుంబాల నుంచి తప్ప ఎవ్వరూ చదువుకోకూడదనే నియమం ఉంటుంది. ఇది ఊరిని కాపాడే బాలమ్మ అనే దేవత పెట్టిన నియమంగా పటేల్ వారసుడైన చిన్న పటేల్ (అజయ్) అందరినీ నమ్మించి ఊరిపై తన ఆధిపత్యాన్ని సాగిస్తుంటాడు. ఐతే చదువు మాత్రమే తమ జీవితాలను మార్చగలదని నమ్మే గంగాధర్ (యువ చంద్ర) తనకు సాధ్యం కాని చదువును తన బిడ్డ బుజ్జమ్మ (బేబీ తనశ్వి)కు అయినా ఇవ్వాలనుకుంటాడు. ఊరి కట్టుబాట్లను దాటి బిడ్డకు రహస్యంగా చదువు చెప్పిస్తుంటాడు. ఈ విషయం తెలిసిన పటేల్.. గంగాధర్ మీద కక్ష కడతాడు. తన కుటుంబాన్ని నానా అవస్థల పాలు చేసి.. గంగాధర్ తో పాటు తన బిడ్డను మట్టుబెట్టడానికి ప్రణాళిక వేస్తాడు. మరి ఈ అడ్డంకులను గంగాధర్ అధిగమించగలిగాడా.. పటేల్ ను ఎదిరించి నిలబడగలిగాడా.. తన బిడ్డను చదివించగలిగాడా అన్నది మిగతా కథ.

కథనం-విశ్లేషణ:

తెలుగులో పల్లెటూరి కథలను పక్కన పెట్టేసి చ్ఛాలా కాలమైంది. అక్కడికి వెళ్తే ఎన్నో మట్టి కథలు దొరుకుతాయి. ఇంకా చరిత్రలోకి వెళ్తే కదిలించే కథలకు లోటే లేదు. పల్లెటూర్లలోని సంస్కృతులు.. ఆనందాలు.. కట్టుబాట్లు.. దురాచారాలు.. కష్టాలు.. కన్నీళ్లను తరచి చూస్తే ప్రేక్షకులను కదిలించే కథలెన్నో బయటికి వస్తాయనడానికి ఎన్నో రుజువులున్నాయి. కమెడియన్ వేణు ‘బలగం’ అనే తెలంగాణ పల్లెటూరి కథను ఎంత హృద్యంగా తెరకెక్కించి ప్రేక్షకుల మెప్పు పొందాడో తెలిసిందే. అంతకంటే ముందు అగ్ర దర్శకుడు సుకుమార్ ‘రంగస్థలం’తో ఆంధ్రా పల్లెటూరి కథను అద్భుతంగా తెరపై ఆవిష్కరించాడు. ఈ కోవలో ఇప్పుడు ‘పొట్టేల్’ అనే మరో పల్లె కథ తెరపైకి వచ్చింది. పటేల్ వ్యవస్థ ఆధిపత్యం సాగుతున్న రోజుల్లో వెనుకబడ్డ కులానికి చెందిన ఓ వ్యక్తి తన పాపకు చదువు చెప్పించడానికి చేసిన పోరాటం నేపథ్యంలో ఎంతో హృద్యంగా తెరకెక్కిన చిత్రమిది. కమర్షియల్ హంగులేమీ జోడించకుండా కేవలం కథను మాత్రమే చెప్పిన ఈ సినిమా చూస్తే ఎవ్వరైనా కదిలిపోవాల్సిందే. అంత నిజాయితీగా ఈ కథను తెరకెక్కించాడు దర్శకుడు సాహిత్ మోతు?రి. కానీ ఎంత ఎమోషనల్.. సెంటిమెంట్ టచ్ ఉన్నప్పటికీ.. అక్కడక్కడా అయినా హీరోయిక్ మూమెంట్స్.. హైస్ ఉండాలని ప్రేక్షకులు ఆశించడం సహజం. ఈ విషయంలో ఒకింత నిరాశకు గురిచేసినప్పటికీ ‘పొట్టేల్’ కచ్చితంగా ఓ గొప్ప ప్రయత్నం అనడంలో సందేహం లేదు. ఇప్పుడంటే పరిస్థితులు ఎంతో మెరుగుపడ్డాయి. ఎంత మారు మూల పల్లెటూరిలో అయినా తిండి.. గూడు.. చదువు లాంటి ప్రాథమిక అవసరాలకు ఢోకా లేదు. కానీ కొన్ని దశాబ్దాల వెనక్కి వెళ్తే అగ్ర కులాల ఆధిపత్యానికి అణగారిన వర్గాలు అల్లాడి పోతూ.. రోజూ మూడు పూటలా ముద్ద నోట్లోకి పోని.. సరైన ఇల్లు లేని.. అలాగే పిల్లలు బడిలో చదువుకోలేని పరిస్థితులున్నాయి. ముఖ్యంగా తెలంగాణలో పటేల్ వ్యవస్థ ఆధిపత్యం గురించి ముందు తరాల వాళ్లు కథలు కథలుగా చెబుతారు. మూఢ నమ్మకాలు.. దురాచారాలను తమకు అనుకూలంగా మలుచుకుని పటేల్ వ్యవస్థ వేరే కులాలను తమ కాళ్లకింద పెట్టుకుని విశృంఖలంగా తయారైన ఆ రోజుల్లో ఈ కథ నడుస్తుంది. అప్పటి వాతావరణాన్ని కళ్లకు కట్టినట్లు చూపిస్తూ అప్పటి ఓ పల్లెటూరిలో మనం తిరుగుతూ అక్కడి మనుషుల్ని చూస్తున్న భావన కలిగేలా సజీవమైన పాత్రలు, పరిస్థితుల మధ్య ఓ కథను నరేట్ చేశాడు దర్శకుడు సాహిత్ మోతు?రి అతను ఎంచుకున్న కథాంశం చాలా ఉదాత్తమైనది కావడం..అది అందరూ రిలేట్ చేసుకునే అంశం కావడంతో ప్రేక్షకులు దీనికి బాగా కనెక్ట్ అవుతారు. పిల్లల చదువు కోసం ఏ తల్లిదండ్రులైనా ఎంత తపిస్తారో ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. తమ స్థాయికి మించి ఖర్చు పెట్టి ఉన్నత చదువులు చదివించాలని చూస్తారు. ఐతే అసలు బడికి పంపి చదివించడమే అసాధ్యంగా మారిన పరిస్థితుల్లో.. ఓ తండ్రి దాని కోసం తన జీవితాన్ని పణంగా పెట్టి పోరాడే తండ్రి కథ ప్రేక్షకుల కళ్లను తడి చేస్తుంది. ఆ తండ్రి పడే కష్టం.. చేసే త్యాగాలు కాస్త సినిమాటిగ్గా అనిపించినా.. తన తపనను మాత్రం ప్రేక్షకులు ఫీలవుతారు. సినిమాను డ్రైవ్ చేసేది ఈ ఎమోషనే. దర్శకుడు కొన్ని దశాబ్దాల కిందటి తెలంగాణ పల్లెటూర్లలోని పరిస్థితులు.. మనుషులు.. సంస్కృతి.. ఆచారాల మీద ఎంతో పరిశోధన చేసి పొట్టేల్ సినిమా తీశాడని ప్రతి సన్నివేశంలోనూ తెలుస్తూనే ఉంటుంది.కుల వివక్ష నేపథ్యంలో సాగే సన్నివేశాలు చూస్తే పరిస్థితులు మరీ ఇంత దారుణంగా ఉండేవా.. ఇలా ఎక్కడైనా జరుగుతుందా అని ఆశ్చర్యం కలుగుతుంది. కానీ అప్పుడలాంటి పరిస్థితులు ఎందుకున్నాయో సరైన కారణాలు చూపించడంతో ప్రతి సన్నివేశం కన్విన్సింగ్ గా అనిపిస్తుంది. పల్లెటూర్లలో దురాచారాల గురించి చాలా వివరంగా.. ఆసక్తి రేకెత్తించేలా సన్నివేశాలను తీర్చిదిద్దాడు దర్శకుడు. చదువు లేక తమ్ముడిని.. చదువు కావాలని పోరాడి తండ్రిని ఎలా కోల్పోయాడో చూపించి.. తన బిడ్డ కోసం అతను ప్రాణాలకు తెగించి పోరాడ్డం వెనుక ఎమోషన్లో బలాన్ని పెంచాడు. ఇక అజయ్ చేసిన విలన్ పాత్రను అద్భుతంగా తీర్చిదిద్దడం.. అందులో తన పెర్ఫామెన్స్ కూడా అదిరిపోవడంతో పొట్టేల్ ఆద్యంతం మంచి ఇంటెన్సిటీతో సాగుతుంది. హీరో-విలన్ మధ్య వైరాన్ని కూడా బాగా ఎస్టాబ్లిష్ చేయడంతో కథ రసవత్తరంగా నడుస్తుంది. హీరో కుటుంబ నేపథ్యం గురించి చెప్పడంతో మొదలయ్యే ఈ కథ.. తర్వాత తన ప్రేమకథతో మరింత ఆసక్తికరంగా మారుతుంది. ఇంటర్వెల్ సమయానికి కథ మంచి మలుపు తిరిగి.. ఇంటెన్సిటీ ఇంకా పెరుగుతుంది. పొట్టేల్ ద్వితీయార్ధం మాత్రం ఒకింత నిరాశపరుస్తుంది.




కథానాయకుడికి సరైన టార్గెట్ ఫిక్స్ చేయడంలో దర్శకుడు తడబడ్డాడనిపిస్తుంది. రాను రాను తన కష్టాలు పెరిగిపోవడం.. కథ మరీ సీరియస్ గా నడవడంతో ప్రేక్షకుడు ఉక్కిరి బిక్కిరి అయిపోతాడు. ఎంతకీ రిలీఫ్ కనిపించదు. కథలోని అంశాలు నిరాశాజనకంగా సాగడంతో పొట్టేల్ భారంగా మారుతుంది. ఐతే పతాక సన్నివేశాలు మాత్రం ప్రేక్షకులు కోరుకున్న హై ఇస్తాయి. ఇక్కడ కూడా హీరోయిక్ ఎలివేషన్లు ఏమీ లేకుండా కథలో భాగంగానే ఆ హై వస్తుంది. క్లైమాక్స్ రియలిస్టిగ్గా.. ఇంటెన్స్ గా సాగి ముగింపులో పొట్టేల్ మెరుపులు మెరిపిస్తుంది. సెంటిమెంట్ డోస్ కొంచెం తగ్గించి.. ద్వితీయార్ధాన్ని ఇంకొంచెం బిగితో తీర్చిదిద్దుకుని ఉంటే పొట్టేల్ వేరే స్థాయి సినిమా అయ్యుండేది. కొన్ని లోపాలున్నప్పటికీ.. గొప్ప కథతో నిజాయితీగా చేసిన ఈ ప్రయత్నం కచ్చితంగా ప్రేక్షకులకు ఓ భిన్నమైన అనుభూతిని కలిగిస్తుంది. ఉదాత్తమైన కథతో ముడిపడ్డ సీరియస్ సినిమాలను ఇష్టపడేవారికి పొట్టేల్ మంచి ఛాయిస్. దశాబ్దాల కిందటి తెలంగాణ పల్లెటూరి ముఖచిత్రం గురించి తెలుసుకోవాలంటే ఈ సినిమా కచ్చితంగా చూడాల్సిందే.

నటీనటులు: ఈ కథను అర్థం చేసుకుని నటించగలిగే ఆర్టిస్టులనే ఎంచుకున్నాడు దర్శకుడు సాహిత్ మోతు?రి. కొన్ని దశాబ్దాల వెనుకటి తెలంగాణ పల్లెటూరి పరిస్థితులకు తగ్గట్లు ఆర్టిస్టులందరూ సహజంగా నటించారు. యాస సహా అన్ని విషయాల్లోనూ ఆర్టిస్టులు జాగ్రత్త పడ్డారు. యువచంద్ర కొత్త నటుడిలా అనిపించడు. అనుభవం ఉన్న వాడిలా నటించాడు. కూతురి చదువు కోసం తపిస్తూ ఏం చేయడానికైనా సిద్ధపడే తన పాత్రతో ప్రేక్షకులు బాగా కనెక్ట్ అవుతారు. తన నటన కొన్ని చోట్ల కన్నీళ్లు పెట్టిస్తుంది. ‘మల్లేశం’ తర్వాత అనన్య నాగళ్ళకు మళ్లీ నప్పే పాత్ర దక్కింది. అణచివేతకు గురవుతూ అవసరమైనపుడు తిరగబడే పాత్రలో తన నటనా ఆకట్టుకుంటుంది. సినిమాలో షో స్టీలర్ అంటే.. అజయే. ఎంతో ప్రతిభ ఉన్నప్పటికీ ఎక్కువగా చిన్న పాత్రలకే పరిమితమవుతున్న అజయ్.. ఈ చిత్రంలో ఫుల్ లెంగ్త్ విలన్ పాత్రలో చెలరేగిపోయాడు. సినిమా మొదలైన కాసేపటికే ఆ పాత్రను ప్రేక్షకులు అసహ్యించుకుని తన మీద కసితో రగిలిపోయేలా అతను చాలా బాగా నటించాడు. కథకు అవసరమైన ఇంటెన్సిటీని తీసుకురావడంలో అజయ్ పాత్ర.. తన నటన కీలక పాత్ర పోషించాయి. ఇక కథకు కేంద్రమైన బుజ్జమ్మ పాత్రలో కనిపించిన చిన్నారి కూడా ఆకట్టుకుంది. నోయెల్.. శ్రీకాంత్ అయ్యంగార్.. మిగతా నటీనటులందరూ కూడా సహజంగా నటించారు.

సాంకేతిక వర్గం: ఎక్కువగా లవ్ స్టోరీలకు పేరుపడ్డ శేఖర్ చంద్ర.. ‘పొట్టేల్’ లాంటి ఎమోషనల్ టచ్ ఉన్న రస్టిక్ మూవీకి అదిరిపోయే సంగీతం అందించాడు. తన నేపథ్య సంగీతం సినిమాలో ఇంటెన్సిటీని పెంచడంలో.. భావోద్వేగాలు బాగా పండేలా చేయడంలో ముఖ్య పాత్ర పోషించింది. శేఖర్ పాటలు పర్వాలేదనిపిస్తాయి. చార్ట్ బస్టర్ సాంగ్స్ ఏవీ లేవు కానీ.. సినిమాలో ఇమిడిపోయాయి. మోనిష్ భూపతి రాజు విజువల్స్ సినిమాకు ఆకర్షణగా మారాయి. ఒకప్పటి తెలంగాణ పల్లెటూరిని ప్రతిబింబించేలా విజువల్స్ తో ఒక రస్టిక్ ఫీల్ తీసుకురాగలిగాడు సినిమాటోగ్రాఫర్. ఆర్ట్ వర్క్ కూడా బాగుంది. చిన్న సినిమా అయినా మంచి క్వాలిటీ చూపించారు నిర్మాతలు. ఇక రైటర్ కమ్ డైరెక్టర్ సాహిత్ మోతు?రి నిజాయితీగా ఒక కథ చెప్పాలని చూశాడు. అందులో ఏమాత్రం రాజీ పడలేదు. రచయితగా.. దర్శకుడిగా తన పనితనాన్ని చాటే ఎపిసోడ్లు చాలా ఉన్నాయి. సాహిత్ కమర్షియల్ విలువల గురించీ ఆలోచించలేదు. ఇది సినిమాకు బలమో బలహీనతో చెప్పలేని పరిస్థితి. ద్వితీయార్ధంలో కథనం కొంచెం ఎగుడుదిగుడుగా అనిపిస్తుంది. సెంటిమెంట్ డోస్ ఎక్కువైపోవడం వల్ల ‘పొట్టేల్’ కొంచెం భారంగా తయారైంది. సినిమాలో కొన్ని హైస్ ఉండేలా చూసుకుని ఉంటే.. దీని రీచ్ పెరిగేది.

చివరగా: పొట్టేల్.. మెలిపెట్టే మంచి కథ రేటింగ్- 2.75/5